



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, కోనసీమ అభివృద్ధికి స్ఫూర్తిదాయకమైన సేవలందించి, తెలుగువారి ప్రతిభను చాటుతూ లోక్ సభ స్పీకర్ హోదాలో దేశ రాజకీయాల్లోనే ఒక ధ్రువతారగా వెలిగారు జీఎంసి బాలయోగి గారు. బాలయోగి గారి వర్ధంతి సందర్భంగా ఆ ప్రజానాయకుని స్మృతికి నివాళులు

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నేను టెర్రరిస్ట్‌ను కాను.. వారియర్‌ని

- పెద్దిరెడ్డి ఇలాకాలో నిప్పులు చెరిగిన నారా లోకేష్



- గంజాయిపై త్వరలోనే చర్యలుంటాయి
- తెలంగాణకు తరలివెళ్లిన ఫాక్స్ కాన్ కంపెనీ
- 2025 జనవరి నాటికి జాబ్ క్యాలెండర్ విడుదల
- పుంగనూరులో యధేచ్ఛగా భూకబ్జాలు
- పుంగనూరులో చల్లా బాబుకు అండగా నిలవాలి

"నేను టెర్రరిస్టుని కాదు. వారియర్‌ని" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు.యువగళం పాదయాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం కొత్తపేట నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో ప్రజానీకం బహిరంగసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ ప్రసంగిస్తూ మంత్రి పెద్దిరెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పెద్దిరెడ్డీ.. భయం నా బయోడేటా లో లేదు. నువ్వు ఏం చేస్తావో చేస్కో.. ఈ లోకేష్ తగ్గే ప్రసక్తే లేదు" అని సవాల్ విసిరారు. 2024లో పుంగనూరులో టిడిపి జండా ఎగురటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తన పాదయాత్ర చుట్టూ 20మంది ఎస్సైలు, 10మంది సి ఐలు, ఆరుగురు డిఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, వజ్రవాహనం ఎందుకయ్యా జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. జగన్ పాలనలో పోలీసులతో సహా అన్నివర్గాల ప్రజలూ బాధితులేనని చెప్పారు. గతంలో జగన్ ఊరూరా తిరిగి నిరుద్యోగులకు 2.30 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ప్రతిఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ నిర్వహణపై, 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్, ఒక ఇంట్లో చదివే విద్యార్థులందరికి అమ్మఒడి,

11వ

# టిడిపి కుటుంబమే సర్వస్వంగా...



- కుటుంబ పెద్దగా బాధ్యతల నిర్వహణ
- భావితరాల భవిష్యత్ కోసం తపన
- రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రణాళికలు
- టిడిపి శ్రేణులకు కొండంత అండగా
- రాజకీయ యవనికపై రియల్ హీరోగా చంద్రబాబు

తెలుగుదేశం పార్టీకి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ప్రజాక్షేత్రంలో చెదరని బలం వుంది. అందుకు చంద్రబాబు మహోన్నత ఆదర్శం, వ్యక్తిత్వం ప్రధాన కారణం. నాలుగు దశాబ్దాలుగా టిడిపి తోనే మమేకమై పయనం సాగిస్తున్న నాయకులు ఒక్క టిడిపికే సొంతం. టిడిపి అనేది కేవలం అధికారం కోసం అర్రులు చాచే ఒక రాజకీయ పార్టీ కాదు. సమాజం పట్ల బాధ్యత కలిగిన ఒక ప్రజాస్వామిక శక్తి. తన విజన్ తో ప్రపంచాన్ని ఒక 'గ్లోబల్ విలేజ్' గా రూపొందించిన చంద్రబాబు, పార్టీ పట్ల సైతం అదే దార్శనికత ప్రదర్శించి టిడిపి అంతా ఒకే కుటుంబం అనే రీతిలో తీర్చిదిద్దారు. కుటుంబ పెద్దగా చంద్రబాబు పార్టీ శ్రేణులపై వాత్సల్యం కనబరుస్తారు. మమకారం చూపిస్తారు. తప్పుదోవ పట్టకుండా మందలిస్తారు. ఎవరికైనా ఏదైనా కష్టం వస్తే తాను విలవిల లాడిపోతారు. గత ఏడాది మాచర్ల లో చంద్రయ్య అనే బిసి నాయకుడు హత్యకు గురయినప్పుడు తల్లడిల్లి పోయారు. అంత్యక్రియలకు స్వయంగా హాజరై ఆయన భౌతిక కాయాన్ని భుజాలపైకెత్తుకుని మోశారు. తాజాగా ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మరణానికి చంద్రబాబు శోకసంద్రంలో మునిగిపోయారు. ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలన్నీ రద్దుచేసుకొని అంత్యక్రియలలో స్వయంగా పాల్గొన్నారు. ఇన్ని రోజులు పార్టీని మోసిన అర్జునుడు పార్థివ దేహాన్ని చంద్రబాబు తన భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్లారు. అంతేగాక బచ్చుల అర్జునుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో చంద్రబాబు ప్రతిరోజూ ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేసేవారు. ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్యులతో నూ మాట్లాడారు. ఒక కుటుంబం విషయం లో పెద్ద గా వున్న వ్యక్తి ఏ విధంగా వ్యవహరిస్తారు, అదే తరహాలో, కొన్ని సందర్భాలలో అంతకు మించి చంద్రబాబు

11వ



ఇన్వెస్ట్‌మెంటా పొదా,?
మనం భూములు అడుగుతాం,
వాళ్ళిస్తారు.మనం అమ్ముకుంటాం
వాళ్ళతో కలిసి పంచుకుంటాం!

# పట్టాభి సహా 13 మంది టిడిపి నేతలకు బెయిల్ మంజూరు



తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌కు బెయిల్ మంజూరయింది. కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల పిటీషన్‌ను తిరస్కరించిన విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఆయనను బెయిల్ పై విడుదల చేయాలని ఆదేశించింది. గన్నవరంలో తెలుగుదేశం కార్యాలయంపై వైసిపి మూకల దాడి నేపథ్యంలో బాధితులను పరామర్శించడానికి వెళ్లిన పట్టాభి, ఇతర నేతలపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు చేశాక ఆయన ఆచూకీ తెలియకుండా వివిధ పోలీస్ స్టేషన్ లకు తిప్పారు. ఆయన అరెస్టు, ఆచూకీ తెలియకుండా చేయడంపై భారీ పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో చివరకు విజయవాడ కోర్టులో హాజరు పరిచారు. బెయిల్ పిటీషన్ పై గురువారం విజయవాడ కోర్టులో వాదనలు ముగిశాయి. తుది ఉత్తర్వుల నిమిత్తం న్యాయమూర్తి కేసును శుక్రవారానికి వాయిదా వేశారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి పట్టాభి తో సహా 13 మంది తెలుగుదేశం నేతలకు షరతులతో

11వ

# పుంగనూరు నియోజకవర్గంలో యువనేతకు జననీరాజనం





జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచకపాలనపై పోరుసాగిస్తూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 33వరోజు (శుక్రవారం) పుంగనూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. కొమ్మురెడ్డిపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్రకు నియోజకవర్గ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు రోడ్లవెంట నిలబడి చేతులు ఊపుతూ యువనేతను స్వాగతించారు. పెద్దఎత్తున పూలవర్షం కురిపిస్తూ బాణా సంచా కాలుస్తూ యువకులు కేరింతలు కొట్టారు.  కొమ్మురెడ్డిపల్లిలో పాదయాత్ర ప్రారంభానికి





ముందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బచ్చల అర్జునుడు గారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ గా అర్జునుడు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం క్యాంప్ సైట్ వద్ద తనని కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలతో సెల్ఫీలు దిగారు. ప్రతివారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగారు. అభిమానులకు సెల్ఫీలు ఇస్తున్న సమయంలో  లోకేష్ ని పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సర్ప్రైజ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో ప్రజలతో కలిసి క్యూ లో నిలబడ్డారు. లోకేష్ దగ్గర కు వెళ్లి సెల్ఫీ కావాలని సీనియర్ నాయకులు అడగడంలో యువనేత చిరునవ్వులు చిందించారు.  ప్రజా సమస్యల పోరాటం కోసం గట్టిగా పోరాడుతున్నారంటూ యువనేతను అభినందించారు. కొమ్మురెడ్డివారిపల్లి వద్ద క్యాంప్ సైట్ వద్ద మహిళలు యువనేతకు ఎదురేగి పూర్ణకలశాలతో స్వాగతం పలకగా, గ్రామ మహిళలు హారతులిచ్చి నీరాజనాలు పలికారు. పోశంవారిపల్లి వద్ద మహిళలు రోడ్లవెంట నిలబడి ఘనస్వాగతం పలికారు. కొత్తపేటలో భారీ గజమాలతో యువనేతకు స్వాగతించారు. కొత్తపేటలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు దారివెంట 3వేల కొబ్బరికాయలు కొట్టి యువనేతకు ఘనస్వాగతం పలికారు. కొత్తపేటలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో యువనేత కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. బలిజపల్లి గ్రామం వద్ద భోజన విరామం అనంతరం మంగళంపేటలో యువనేతకు గ్రామస్థులు మేళతాళాలతో స్వాగతం పలికారు. పులిచర్ల గ్రామశివార్లలో చెట్టునీడను కొబ్బరిబోండాలు అమ్ముకుంటున్న ఓ వ్యాపారిని ఆప్యాయంగా పలకరించారు. పులిచర్ల గ్రామంలో మైనారిటీ పెద్దలు, గ్రామస్తులు యువనేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. పులిచర్ల సెంటర్ లో యువనేత గ్రామస్తులనుద్దేశించి ప్రసంగించారు. పులిచర్ల పాఠశాల విద్యార్థులతో సెల్ఫీలు దిగారు. బాలికల హాస్టల్ విద్యార్థినులను పలకరించి సదుపాయాలపై ఆరా తీశారు. అధికారంలోకి వచ్చాక అన్ని సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. కొక్కువారిపల్లి విడిది కేంద్రానికి చేరుకునే ముందుకు పోలీసులు ఎగురవేస్తున్న డ్రోన్ ను చూసిన యువనేత పిడికిలి బిగించి ఇది యువగళం అని వ్యాఖ్యానించారు.

**టిడిపి కార్యకర్తలను వేధిస్తే తాటతీస్తా!**

పులిచర్ల సెంటర్ లో స్టూల్ పై నిలబడి యువనేత స్థానికుల నుద్దేశించి మాట్లాడుతూ...నా సౌండ్ మైక్,



స్టూల్ జగన్ రెడ్డి లాక్కున్నారు. అయినా ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదు. ఈ నియోజకవర్గంలో పెద్దిరెడ్డిని 43వేల మెజారిటీతో గెలిపించారు. మీ సంక్షేమం కోసం ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు. పాడి, మామిడిరైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. పుంగనూరులో ఎక్కడ చూసినా పెద్దిరెడ్డి పాపాలే. ప్రశ్నించిన టిడిపి నేతలపై అక్రమంగా కేసులు బనాయించి వేధిస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దు.నాపై అక్రమంగా 20కేసులు బనాయించారు. అయినా భయపడకుండా పోరాటం చేస్తున్నా. పుంగనూరులో టీడీపీ జెండాను ఎగురువేయండి. నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం. టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా ఏ అధికారినైనా వదిలే ప్రసక్తిలేదు. వాళ్ల తాటా తీస్తా.



**యువనేతను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఇన్నోవా కార్ల లబ్ధిదారుల సంఘం**

పాదయాత్ర దారిలో పులిచర్ల వద్ద ఎస్సీ, ఎస్టీ ఇన్నోవా కార్ల లబ్ధిదారుల సంఘం ప్రతినిధులు యువనేతను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. టీడిపి



హయాంలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఎన్ఎస్ ఎఫ్ డిసి ద్వారా ఇన్నోవా కార్లను సబ్సిడీపై తీసుకున్నాం. అప్పటినుంచి వాటిపై ఆధారపడి జీవిస్తున్నాం. ట్రావెల్స్ రంగంలో పోటీపెరగడంతో మా కార్లకు ఆశించినంతగా వ్యాపారం లేదు. వైట్ బోర్డు కలిగిన వాహనాలు ఎటువంటి పర్మిట్లు లేకుండానే కిరాయికి తిప్పుతుండటంతో మా వాహనాలకు గిరాకీ లేకుండా పోయింది. దీనివల్ల మాకు ఇబ్బంది ఏర్పడుతోంది. పర్మిట్లు, ట్యాక్సులు క్రమం తప్పకుండా చెల్లించడం భారంగా మారింది. కార్పొరేషన్ అధికారుల వత్తిడి భరించలేక, ఈఎంఐ కట్టలేకపోతున్నాం. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. టిడిపి అధికారంలోకి వచ్చాక 3నెలలకు ఒకసారి కడుతున్న ట్యాక్స్ ను రద్దుచేయాలి. సౌత్ జోన్ పర్మిట్ ను కల్పించాలి. వైట్ బోర్డు టాక్సీలను అరికట్టాలి. కరోనా సమయంలో రెండేళ్లు ఎటువంటి వ్యాపారం లేదు. అప్పటినుంచి ఈఎంఐలు కట్టాలని కార్పొరేషన్ అధికారులు వత్తిడి తెస్తున్నారు. ఇన్నోవా కార్లపై ఉన్న బకాయిలను రద్దుచేసి ఆదుకోవాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందాలనే ఉద్దేశంతో టిడిపి ప్రభుత్వ హయాంలో ఇన్నోవా కార్లను సబ్సిడీపై అందజేశాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని రద్దుచేయడమేగాక లబ్ధిదారులను ఏదోవిధంగా ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంలో వివిధ విభాగాలకు అవసరమైన వాహనాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల నుంచే అద్దెకు పెట్టేలా చర్యలు తీసుకుంటాం. రవాణాశాఖ నుంచి ఎటువంటి వేధింపులు లేకుండా చూస్తాం. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉంది. తిరిగి చంద్రన్నను గెలిపించేందుకు మీ వంతు సహకారం అందించండి.



## సరదా... సరదాగా ...

టిడిపి సీనియర్ నేతలు పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను శుక్రవారం ఆశ్చర్యానికి గురిచేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో ప్రజలతో కలిసి క్యూ లో నిలబడిన పయ్యావుల, అమర్నాథ్, లోకేష్ దగ్గర కు వెళ్లి ఫోన్ ఇచ్చి సెల్ఫీ కావాలి అని అడిగి సర్ప్రైజ్ చేసిన నేతలు. సెల్ఫీ తీసుకున్న తరువాత ప్రజా సమస్యల పోరాటం కోసం గట్టిగా పోరాడుతున్నారు అంటూ లోకేష్ ని అభినందించిన పయ్యావుల కేశవ్.

# టిడిపి కుటుంబమే సర్వస్వంగా ...

(మొదటిపేజి తరువాయి)

బాధ్యతలు నిర్వర్తించారు. ఏడాది క్రితం పార్టీ కార్యాలయంలో పనిచేసే కుమారస్వామి అనే ఉద్యోగి గుండెపోటు తో మరణించినప్పుడూ చంద్రబాబు ఇదే బాధ్యత చేపట్టారు. కొంతమంది నాయకులు, కార్యకర్తలు పై పోలీసు కేసులు నమోదు కావటం, అరెస్ట్ అయి చిత్రహింసలకు గురికావటం వంటి సందర్భాలలో చంద్రబాబు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నాను అనే భరోసా కల్పించారు. కొమ్మారెడ్డి పట్టాభిరామ్, దొంతు చిన్నా, దారపునేని నరేంద్ర తదితరులు పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించి, అక్రమ కేసులు బనాయించినప్పుడు చంద్రబాబు ఇదే తరహా ధోరణి కనబర్చారు. కుప్పం, పుంగనూరు, పీలేరు నియోజకవర్గంలో బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, అరెస్ట్ చేసినప్పుడు, ఆయా ప్రాంతాలలో జైళ్లకు వెళ్లి స్వయంగా వారిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యుల్లో మనోస్థైర్యం నింపారు. వీళ్లేవరూ చంద్రబాబు కు బంధువులు కారు. స్నేహితులు కారు. అంతకు మించి అనుబంధం వున్న పార్టీ కుటుంబ సభ్యులు. ఒక తండ్రి కుటుంబ సభ్యులు అందరినీ సమదృష్టితో చూస్తాడు. చంద్రబాబూ అంతే. కుటుంబ సభ్యుల స్థాయి, సామాజిక వర్గం తో నిమిత్తం లేదు. చిరుద్యోగి అయినా, రాష్ట్ర స్థాయి నాయకుడైనా ఓకే విధమైన ప్రేమ, ఆప్యాయత కనబరుస్తారు. చంద్రబాబు ఎప్పుడూ సామాజిక న్యాయం కోసమే పోరాడుతారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు అత్యుత్తమ విద్య నందించటం, విపత్తుల సమయంలో అవసరార్థులకు ఆపన్నహస్తం అందించటం చంద్రబాబు నిర్వర్తిస్తున్న కుటుంబ బాధ్యతలలో మరో కోణం. దేశంలోని మరే ఇతర రాజకీయ పార్టీ లలోనూ ఈ తరహా కుటుంబ వాతావరణం కానరాదు. ఒక వైపు తన విజన్ తో రాష్ట్ర భవిష్యత్ కు ప్రణాళికలు వేయటం, మరోవైపు కుటుంబ పెద్దగా పార్టీ శ్రేణులను కాపాడుకోవటం, భావితరాల బంగారుభవిత కోసం అనుక్షణం తపిస్తుండటం వంటి లక్షణాలు ఒక్క చంద్రబాబు లోనే కనిపిస్తాయి. అందుకే వర్తమాన రాజకీయ యవనికపై చంద్రబాబు ఎవర్ గ్రీన్ హీరోగా వెలుగొందుతున్నారు.

# నేను టెర్రరిస్ట్‌ను కాను.. వారియర్‌ని







(మొదటిపేజి తరువాయి)

సిపిఎస్ రద్దు వంటి వాటిపై ఇచ్చిన హామీలను నెరవేరిస్తే, తానే స్వచ్ఛందంగా తన ప్రచార వాహనం, మైకు, స్టూలు ఇచ్చేవేస్తానని తెలిపారు. 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం తథ్యమని చెప్పారు. 2025 జనవరి నాటికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొంతమంది పోలీసులు వైసీపీ నాయకుల మాటలు విని టిడిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని, అధికారంలోకి రాగానే వాటన్నింటిపైనా జుడీషియల్ విచారణ జరిపించి అందుకు కారకులైన వారిని సర్వీసుల నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వైసీపీ నాయకులు ఎపి ని గంజాయి హబ్ గా మార్చివేశారని, యువత, మహిళలు కూడా వాటికి బానిసలను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దానిపై ప్రధాని, నార్కోటిక్ బ్యూరో అధికారులకు లేఖరాశానని, త్వరలోనే చర్యలు తీసుకుంటారని చెప్పారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ పేర్లతో రాష్ట్రాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కొత్తగా కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావటం లేదన్నారు. టిడిపి హయాంలో వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ సైతం తెలంగాణకు వెళ్లిపోయిందని, దానివల్ల లక్షమందికి ఉద్యోగావకాశాలు కోల్పోయినట్తయిందని చెప్పారు.

వైసీపీ పాలనలో పుంగనూరులో మైనారిటీలపై 12 కేసులు పెట్టారని లోకేష్ చెప్పారు. చంద్రబాబు సిఎం కాగానే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ ల తగ్గింపు, ఆదరణ పథకం అమలు చేయకుండా బీసీ లకు జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఈ విషయాన్ని వెనుకబడిన తరగతుల సోదరులంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అధికరంలోకి వచ్చాక ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తిచేయలేని దద్దమ్మ జగన్ అని విమర్శించారు. అప్పర్ తుంగభద్రాపై కర్నాటకలో ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారని, అది పూర్తయితే భవిష్యత్ లో రాయలసీమ ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిపై వైసీపీ ఎంపీలు ఒక్కరూ నోరువిప్పకపోవటం శోచనీయమన్నారు.

**పుంగనూరులో పీ 3 అమలు**

పుంగనూరులో పి 3 ఫార్ములా అమలవుతున్నదని లోకేష్ ఎద్దేవా చేశారు. పుంగనూరు, పెద్దిరెడ్డి, పాపాలు.. ఇదే ఈ నియోజకవర్గంలోని పరిస్థితి అని లోకేష్ చెప్పారు. పెద్దిరెడ్డి ని ఎవరైనా పెద్దాయన అని అనాలని చెబుతున్నారు. ఎందుకు? భూములు దోచుకున్నందుకా? ఇసుక తిన్నందుకా? మత్తిమాఫియాను ప్రోత్సహించినందుకా? గంజాయిని ఎక్కువగా సరఫరా చేస్తున్నందుకా? ఎందుకు పెద్దాయన అనాలని ప్రశ్నించారు. పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డెయిరీ కోసం మిగిలిన డెయిరీలను నాశనం చేశారన్నారు. రెండున్నరేళ్లలో శివశక్తి సంస్థ రైతుల కష్టార్జితం రూ. 20కోట్లు దోచుకున్నదని ఆరోపించారు. వెంకటరెడ్డి యాదవ్, నాగభూషణం, భాస్కర రెడ్డి అనే వ్యక్తులు పుంగనూరు నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్నారని, వారికి భయపడి రాత్రివేళల్లో రైతులు టార్చిలైట్ లు వేసుకొని కాపలా కాస్తున్నారని చెప్పారు.

గత నాలుగేళ్లలో పెద్దిరెడ్డి దోచుకున్న ఆస్తుల విలువ రూ. 10వేల కోట్లు అని ఆరోపించారు. పెద్దిరెడ్డి చేసిన పాపాలన్నీ బయటకు తీస్తామ్, దోచుకున్న మొత్తాన్ని వడ్డీతో సహా రాబట్టి వాటిని పుంగనూరు ప్రజలకోసం ఖర్చు పెడతాం అని వెల్లడించారు.

**మదనపల్లి జిల్లా ఏర్పాటు**

టిడిపి అధికారంలోకి రాగానే పుంగనూరు, పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాలను కలిపి మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పాడి , మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. పుంగనూరు లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. నెట్టిగుంటపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్ కోసం వందమంది రైతుల భూములు లాక్కుని, చీనీ చెట్లను కొట్టివేశారని ఆరోపించారు. భూములు కోల్పోయిన వారందరికి పరిహారం చెల్లిస్తామని చెప్పారు. తాను మంత్రిగా వున్నప్పుడు పెద్దిరెడ్డి అడుగక పోయినా పుంగనూరు నియోజకవర్గానికి వంద కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అందుకు పెద్దిరెడ్డి అడ్డుపడ్డారన్నారు. 2024 లో పుంగనూరు లో చల్లా బాబుకు అండగా నిలిచి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎవరూ కేసులకు భయపడవద్దని కోరారు. తన పాదయాత్రలో ప్రతి 33 కిలోమీటర్లకు ఒక కేసు వంతున నమోదు చేస్తున్నారని. అయినా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని చెప్పారు. పుంగనూరు పెద్దిరెడ్డిని, తాడేపల్లి పిల్లిని శాశ్వతంగా ఇంటికే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు.

## పట్టాభి సహా 13 మంది టిడిపి నేతలకు బెయిల్ మంజూరు

(మొదటిపేజి తరువాయి)

కూడిన బెయిల్ మంజూరు చేశారు. మూడు నెలలపాటు ప్రతి గురువారం పోలీస్ స్టేషన్లో హాజరుకావాలని బెయిల్ నిబంధనలో పేర్కొన్నారు. పట్టాభి తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. గన్నవరం టిడిపి నేత దొంతు చిన్నా, గన్నవరం టిడిపి కార్యాలయం దాడి చేసిన వైసిపి మూకలను వదిలిపెట్టి బాధితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులను పోలీసులు బనాయించడంపై రాష్ట్రస్థాయిలో తీవ్ర నిరసనలు వ్యక్తమైనాయి. ఈ కేసులో విచిత్రం ఏమిటంటే ఫిర్యాదు చేసిన సీఐ ఎస్సీ లేదా ఎస్టీ కాకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెలరేగాయి.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

> చిరంజీవిరావు గెలుపు కోసం ఉత్తరాంధ్రా పట్టభద్రులు ఏకం కావాలి. శాసన మండలిని రద్దుచేస్తామని నాడు చెప్పిన వైసిపి ప్రభుత్వం నేడు శాసనమండలికి ఓట్లు అడగటం విడ్డూరంగా ఉంది
> - కోండ్రు మురళి, మాజీ మంత్రి



## చిరంజీవిరావు గెలుపు కోసం ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఏకం కావాలి : కోండ్రు మురళి



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ. చిరంజీవిరావుని గెలుపించు కోవలసిన బాధ్యత ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఓటర్లు ప్రభుత్వ ఉద్యోగుల పై ఉందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ అన్నారు. టిడిపి బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజారిటీ తో గెలిపించి శాసన మండలి కి పంపించాలని చిరంజీవిరావు గెలుపు కోసం ఉత్తరాంధ్రా పట్టభద్రులు ఏకం కావాలని కోండ్రు కోరారు.ఉత్తరాంధ్రాలో పేరుకుపోయిన సమస్యలను శాసన మండలి లో గళం వినిపించేలా గెలుపుకు నాంది పలకాలనన్నారు. వైసీపీ ప్రభుత్వం శాసన మండలిని రద్దుచేస్తామని నేడు శాసన మండలి కి మద్దతు అడగటం విడ్డూరంగా ఉందని కోండ్రు మండిపడ్డారు. తెదేపా అభ్యర్థిని గెలిపించి ఉత్తరాంధ్ర హక్కులను సాధించుకోవాలని సూచించారు.

అనంతరం రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా శనివారం నాడు రాజాం నియోజవర్గానికి విచ్చేస్తున్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మరియు రాజాం నియోజకవర్గ పరిశీలికులు ( అబ్జర్వర్) గుత్తుల సాయి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్యాంపురం క్యాంప్ కార్యాలయం లో సమావేశం మరియు ప్రచారం నిర్వహించనున్నామని కోండ్రు పేర్కొన్నారు.కావున నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి : కోరాడ రాజబాబు



ఆనందపురం మండలం వేముల వలసలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. భీమిలి నియోజక వర్గం పరిధి ఆనందపురం మండలం వేములవలసలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని వారి మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వ్యాపార చిరంజీవిరావుకి వారి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటవ నెంబర్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేసిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు వారితోపాటు ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# బచ్చుల అర్జునుడు అంత్యక్రియలకు చంద్రబాబు హాజరు









## ముమ్మాటికి అవి ప్రభుత్వ హత్యలే : మహమ్మద్ నసీర్

గుంటూరులో మొన్న రాత్రి జరిగిన అమాయక ప్రజల హత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని మహమ్మద్ నసీర్ అన్నారు. రాష్ట్రములో 40నెలల జగన్ పరిపాలనలో గంజాయి విక్రయాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయని, కాలేజ్ గ్రౌండ్స్, స్కూల్స్ వద్దా, టీ సిగ్రేట్టే స్టాల్స్ వద్దా అధికార పార్టీ నేతల కొనుసైగాల్లో గుట్టు చప్పుడు కాకుండా నడుస్తుందని, అందుకనే పోలీసులు నిమ్మకు నీరెట్టినట్టు చోద్యం చూస్తూ ఉన్నారాని, గంజాయి, కల్తీ మద్యం, ఇసుక మాఫియా, గుట్కా మాఫియాలు



అధికార పార్టీ నాయకుల అండదండలతో నడుస్తుందని, అందుకు ఉదాహరణ గుంటూరులో ప్రజాప్రతినిధి సొంత పరిశ్రమలో నిషేధిత గుట్కా తయారీ జరగడం నిదర్శనం అని, విచ్చలా విడిగా దొరుకుతున్న గంజాయికి యువత, విద్యార్థులు బానిసలుగా మారి దొంగతనాలకు, హత్యలకు వెనకడట్లేదానడానికి గుంటూరులో మొన్న రాత్రి జరిగిన అమాయక ప్రజల హత్యలు ఉదాహరణ అని, రాష్ట్రంలో ఎప్పుడు లేనటువంటి విదంగా వేల కోట్ల హీరోయిన్ లాంటి మాదక ద్రవ్యాల రవాణా జరుగుతున్న ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందని ప్రజలు భావించాల్సి ఉంటుందని, వెంటనే గంజాయి, మద్యం విక్రయలను అరికట్టే విదంగా పోలీసులు నడుంబిగించి అమాయక ప్రజల ప్రాణాలు కాపాడాలని నసీర్ హితవు పలికారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలు రద్దు చేశారు. అంతేగాక మైనార్టీల మీద దాడులు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కువై నాయి. మైనార్టీ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు టిడిపి రావాలి.
– బాబా ఫక్రుద్దీన్ వలి, మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి

# కమలాపురంలో ఇంటింటి ప్రచారం



కమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు 20వ వార్డు, గిడ్డంగి వీధి, ఎస్సీ కాలనీ, చావిడి వీధి పరిధిలోని ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి టిడిపి అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధా న్యత ఓటు (1) వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కమలాపురం మండల టిడిపి నాయకులు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ శాసనమండలి రద్దుకు సిఫారసు చేసిన జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదని నిరుద్యో గులకు అబద్ధపు హామీలతో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హెూదా, మెగా డీఎస్సీ పరి శ్రమలు తెస్తామని చెప్పి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా నిరు ద్యోగులను మోసం చేసిన జగన్‌కి ఎమ్మెల్సీ ఎన్ని కలే లక్ష్యంగా వైసిపికి బుద్ధి చెప్పా లని పట్టభద్రుల ఓటర్లకు సూచించడం జరిగింది.



జె సి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలోని 32వ వార్డ్ నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి గెలిపించ వలసిందిగా ప్రచారం చేయడం జరిగింది.



రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం శ్రీహరిపురం గ్రామంలో పట్ట భద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తు న్న తెదేపా అభ్యర్థి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును రాంగోపా ల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## రాజంపేటలో పట్టుభద్రుల సమీక్షా సమావేశం



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజంపేటలో సమీక్షా సమావేశం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టీడీపి కార్యాలయం నందు శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు నేతృత్వంలో రాజంపేట పట్టణ, మండలంలోని టిడిపి క్లస్టర్,యూనిట్ ఇందార్జీలు, బూత్ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టబద్రుల ఎన్నికల పరిశీలకులు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ బడేటి రాధాకృష్ణ(చంటి) హాజరై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీ పరిధిలో ఉండే ఓటర్లను మోనిటరింగ్ చేస్తూ సెకండ్ క్యాడర్ ను ముందుకు తీసుకొచ్చి ప్రతి 10 మంది ఓటర్లకు పార్టీ తరుపున ఒక్కొక్కరిని నియమించాలని మండల అధ్యక్షుడు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ కి సూచించారు. అలా వేసిన వ్యక్తి ఆ పదిమంది ఓటర్లపై పూర్తి బాధ్యత తీసుకొని పనిచేయాలని ఎన్నికల్లో మనం ఎంత మెజార్టీ తీసుకొస్తే పార్టీలో అంత గుర్తింపు ఉంటుంది అన్నారు. పట్టణ, మండలంలోని టిడిపి కుటుంబసభ్యులు ప్రతి ఒక్కరు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పశ్చిమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపు ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

## భూమిరెడ్డిని గెలిపిద్దాం



తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండలంలోని ఓబిలీడు , తాటి గుంటపల్లి గ్రామాల్లో తిరిగి పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి రామ్ గోపాల్ రెడ్డికి బలపరచాలని కోరడం జరిగింది.

## మైనార్టీలకు లోకేష్ హామీలపై హర్షం : ఫక్రుద్దీన్‌వలి



ముస్లిం బాలికలు చదువు కునేందుకు ప్రత్యేక మదరసా ఏర్పాటు, ఏడాదిలోనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, ముస్లిం మహిళలకు స్వయం ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇవ్వడం పట్ల అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో 2014లో హామీలు ఇవ్వకపోయిన మైనార్టీలకు అనేక సంక్షేమ పథకా లు అమలు చేసారని తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలు రద్దు చేశారు. అంతేగాక మైనార్టీల మీద దాడులు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కువైనాయని చెప్పారు. మైనార్టీ సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేసేందుకు ముస్లింలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు అందరూ అండగా ఉండాలని వినతి చేశారు.

# భూమిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థన



అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం, పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా గుత్తి మండ లం చిట్నేపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల స్కూల్ గుత్తి ఆర్ఎస్ పట్టభద్రులను, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్, జంగాల కాలనీలోని సాయి జూనియర్ కాలేజీలోని లెక్చరర్స్ ఉపాధ్యాయులను, పట్టభద్రులని కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ గోపాల్ రెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటును రాంగోపాల్ రెడ్డికి వేయాలని అభ్యర్థించారు. డాక్టర్ సెల్ రెస్ట్ కార్యదర్శి జావిద్ మాజీ సర్పంచ్ సుంకన్న ధర్మాపురం మాజీ సర్పంచ్ కృష్ణారావు చెట్నేపల్లి అంజి చిట్నేపల్లి రమేష్ రవి బండగేరి అశోక్ బిట్ట ఆదినారాయణ వాల్మీకి రాము వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : ఉమామహేశ్వర్‌నాయుడు



ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం. ప్రస్తుతం జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేద్దామని ఎన్నికల పరిశీలకుడు రాజశేఖర్, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇందార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్లో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ శ్రేణులతో ఉమా మహేశ్వర నాయుడు అధ్యక్షతన సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఇందులో ఉమామహేశ్వర నాయుడు పార్టీ శ్రేణులను ఎన్నికల పరిశీలకు డికి పేరుపేరునా పరిచయం చేసి తెలుగుదేశం పార్టీ తరపున పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని కోరారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



151 ఎమ్మెల్యేలకు సీట్లు ఉంటాయని ప్రకటించే దమ్ము జగన్ కి ఉందా? జగన్‌కు ధైర్యం ఉంటే ఉద్యోగుల జీతాలు ఒకటవ తారీఖున ఇవ్వాలి. వైసీపీకి దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలకు రావాలి.

- ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

## టిడిపి లీగల్ సెల్‌తో వైసిపి అరాచకాల్ని ఎదుర్కొంటాం ..



టీడీపీ లీగల్ సెల్ సహకారంతోనే వైసీపీ అరాచకాల్ని ఎదుర్కోగలుగుతున్నామని టీడీపీ నాయకులు జ.వి. డాక్టర్ చదలవాడ,పోసాని అన్నారు. టీడీపీకి లీగల్ సెల్ కీలక విభాగమని,వైసీపీ ప్రభుత్వం కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసుల పై లీగల్ సెల్ చేసిన న్యాయ పోరాటం పార్టీ ఎప్పటికీ మర్చిపోదని టీడీపీ నేతలు అన్నారు.నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో పల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ కమిటీ ఎన్నిక జరిగింది.జిల్లా లీగల్ సెల్ అధ్యక్షునిగా చంద్ర ఆంజనేయులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.....జగన్ పాలనలో జరుగుతున్న దోపిడి,అక్రమ మైనింగ్, భూ కబ్జాలనులను ప్రశ్నించి టీడీపీ నేతలు,కార్యకర్తల పై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

## మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ లోక్ సభ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి 21 వ వర్ధంతి, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్, శాసన మండలి సభ్యులు, గన్నవరం టిడిపి ఇంఛార్జి బచ్చుల అర్జునుడు అకాల మరణంతో ఇరువురి చిత్రపటాలకు టిడిపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ, సీనియర్ నాయకులు మాజేటి వెంకటేష్, వనమా శివ, వర్ల మాబు, తెలుగు యువత నాయకులు రమేష్, రామారావు, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సింగ్‌నగర్‌లో బచ్చుల అర్జునుడి సంతాప సభ



టిడిపి సెంట్రల్ నియోజకవర్గ బిసి సెల్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు సభకు అధ్యక్షత వహించగా, బిసి సెల్ నాయకులు దివి ఉమామహేశ్వరరావు,ఎరుబోతు రమణరావు, యెన్.సి. బాను సింగ్, సింగం వెంకన్న, పిరియసోమేశ్వరరావు, బెజవాడ తిరుపతి, దాసరి కనకారావు మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు తెలుగుదేశం పార్టీలో నిబద్ధతతో కూడిన క్రమశిక్షణ గల కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్సీ వరకు ఎదిగారని ఈరోజు ఆయన మరణం తెలుగుదేశం పార్టీకే కాక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు పెద్ద లోటని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని బచ్చుల అర్జునుడు రాజకీయ ప్రస్థానం నిరూపించింది అని తెలిపారు.

## ఇక్కడే పోటీ చేస్తా.. ఇక్కడే గెలుస్తా : కోడెల శివరామ్

ఒక్క ఛాన్స్ ఇవ్వండి ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చి చూపిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి నిన్ను నమ్మం అంటూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం ఎద్దేవా చేశారు. పెంచిన చార్జీలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇదేం కర్మ రాష్ట్రానికి నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ముప్పాళ్ల మండలం కుందూరువారి పాలెం గ్రామంలో అట్టహాసంగా జరిగింది .కార్యక్రమానికి గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ కు గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు.



జగ్గయ్యపేట పట్టణంలో అన్నా క్యాంటీన్ వద్ద టిడిపి శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బచ్చుల అర్జునుడుకి నివాళులర్పించిన టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### వినతిపత్రం అందజేత

పోలింగ్ బూత్ ల మార్పు అంశము పై వినతి పత్రం అందించిన చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ పాములపాటి శివ కుమారి,37 వార్డు ప్రజలు. చిలకలూరిపేట పట్టణంలోని 37వ వార్డు లోని. 150, 151 అసంబద్ధంగా పోలింగ్ బూత్ మార్పులపై వివరాలతో సహా, మున్సిపల్ చైర్మన్‌కి, స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌లో డిటికి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ పాములపాటి శివ కుమారి, 37 వార్డు ప్రజలు వినతి పత్రాలు అందజేశారు.



### బచ్చుల అర్జునుడికి నివాళి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ తన రాజకీయ జీవితం సామాన్య కార్యకర్తగా మొదలుపెట్టి మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్ గా ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా,నేడు ఒక ఎమ్మెల్సీగా మరియు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా పదవులు చేపట్టి ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించి, నేడు గన్నవరం నియోజకవర్గంలోని నాయకులందరూ ఏక తాటిపై తీసుకొచ్చి గన్నవరంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి తన జీవితంలో ఎక్కువ శాతం ప్రజలకు అంకితం చేసి గత కొన్ని రోజులుగా నగరపాలక అభివృద్ధిలో తనదైన ముద్ర, తెలుగుదేశం పార్టీలో నియమ నిబంధన కలిగి వేసిన బచ్చుల అర్జునుడు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.



దివంగత తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ శ్రీ బచ్చుల అర్జునుడు, మాజీ లోక్ సభ స్పీకర్ జి ఎం సి బాలయోగి గార్లకు విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ లో ఘనంగా నివాళులు అర్పించిన టీం టిడిపి విజయవాడ నాయకులు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు .ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పాడు. అధికారంలోకి వచ్చి 4సం.గడుస్తున్నా ఇప్పటికీ ప్రత్యేక హెూదా తీసుకు రాలేని అసమర్థ ప్రభుత్వం.

- కందుల నారాయణ రెడ్డి, మాజీ శాసనసభ్యులు



# ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌ను గెలిపించండి : తిరుమలశెట్టి శ్రీను



పార్లమెంట్ పరిధిలోని సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరి గ్రామంలో టిడిపి బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను ఇంటింటికీ తిరిగి పట్టభద్రులను కొరటమైనది . టిడిపి సీనియర్ నాయకుల సమక్షంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వదలకుండా నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతిని రద్దుచేసింది .2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని గెలిపించి, ముఖ్యమంత్రిగా చేయ్యాలని కోరట మైనది.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఇంటింటికి ప్రచారంలో ఇంటూరి



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కంచర్ల శ్రీకాంత్ గెలుపు నీ కాంక్షిస్తూ నెల్లూరు పార్లమంట్, కందు కూరు నియోజకవర్గం నందు విస్తృతంగా ఇంటింటికి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నియోజక వర్గంలోని అన్ని మండలాలలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో వేగం పెంచారు . ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు, లింగ సముద్రం మండలంలోని 3వ క్లస్టర్, పెదపవని గ్రామం, నందు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కాంక్షిస్తూ ఇంటింటికి తిరుగు తూ పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు నమూనా బ్యాలెట్ పత్రాలు ఓటేర్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరులో ఎన్నికల ప్రచారం : పాశిం

మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ ఆదేశాలమేరకు, గూడూరు పట్టణం క్లస్టర్ ఇంచార్జ్ పులిమి శ్రీనివాసరావు సూచనల మేరకు 13, 15వార్డు నందు ఇంటింటికి తిరుగుతూ మొదటి ప్రాధాన్యత ఓటు




శ్రీ కంచర్ల శ్రీకాంత్‌కి ఓటువేసి గెలిపించాలని ప్రచారం చేసిన యూనిట్ ఇంఛార్జి సద్దాం హుస్సేన్,13 వ వార్డు ఇంచార్జీ నాజరుద్దిన్, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి దువ్వూరు రవీంద్రరెడ్డి, పట్టణ మైనారిటీ నాయుకుడు ముత్తుజ, పట్టణ కార్యదర్శి పెపెళ్ళ అమరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



సూళ్లూరుపేట నియోజకవర్గం, దొరవారి సత్రం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శ్రీధర్న మల్లి గ్రామం మీజూరు గ్రామం ఏకొల్లు గ్రామ పంచాయతీ లోని కుప్పారెడ్డిపాలెం గ్రామాల్లో యూని ట్ ఇన్చార్జులు ప్రచారం నిర్వహించారు.

## శ్రీకాంత్‌ను గెలిపించాలి

సర్వేపల్లి నియోజకవర్గం, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా ఈరోజు చిన్నచెరుకూరు గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి కొణతం. రఘుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేడిచర్ల. సతీష్, ప్రధాన కార్యదర్శి నరాల రాంబాబు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజారిటీతో శ్రీకాంత్‌ను గెలిపించాలి : ఎరిక్షన్‌బాబు

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యర్రగొండపాలెం పట్టణంలోని శిలాస్కూల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు వసంత సత్యనారాయణ, పేర్ల పార్థసారథి రెడ్డి , క్లస్టర్ ఇంచార్జి మంత్రూ నాయక్, కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగ నారాయణ రెడ్డి, యూనిట్ ఇంచార్జి కంచర్ల సత్యనారాయణగౌడ్, తోట



మహేష్ నాయుడు, కోత్తమాసు సుబ్రమణ్యం, చిట్యాల వేంగల్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలి పట్టణ నాయకులతో సమావేశం : వలవల



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పొదిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వలవల బాబ్జి పొదిలి పట్టణ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గారికి మద్దతుగా పట్టణంలో నాయకులు ప్రచార ఉధృతం చేయాలని ప్రతి ఓటరును కనీసం రెండుసార్లు అయినా కలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మార్కాపురం మండలం శ్రీరాంపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఓట్ల కోసం ఓటర్లను కలిసి కంచర్ల శ్రీకాంత్‌ని మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కం దుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఓటును వేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాకర్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం 17,18 వార్డులలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 17, 18 వార్డులలో ప్రచారం నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంచి విద్యావంతుడని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో నియోజకవర్గ పరిశీలకులు, తాడేపల్లిగూడెం టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, పట్టణ తెలుగుదేశం నాయకులు, వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రభుత్వ ఆదేశాలతో చట్టవిరుద్ధంగా పనిచేసే అధికారుల్ని మాత్రమే తాము నిలదీస్తున్నాం. పోలీస్ యూనిఫామ్ గర్వంగా, గౌరవంగా పనిచేసేలా చేసింది చంద్రబాబే అని గుర్తుంచుకోవాలి.

- టీడీపీ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పరిటాల సునీత



రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల పరిధిలోని, నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంగంపల్లి సమీపంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాల నందు ఉపాధ్యాయులను, స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టభద్రులను కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెదేపా అభ్యర్థి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులతో కలసి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును రామగోపాల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరిన పరిటాల సునీతమ్మ తదితరులు.

# భూమిరెడ్డిని గెలిపించాలి

ఈరోజు ఆదోని పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వివిధ కాలేజీలలో కెళ్ళి ఓట్లు అభ్యర్థిస్తున్న పరిశీలకులు తిరువూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లగట్ల స్వామిదాసు . ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మీనాక్షి నాయుడు కుమారుడు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు ,



బుద్ధా రెడ్డి , వెంకటేష్ చౌదరి , టీమ్మప్ప , లక్ష్మి నారాయణ, జయరాం, అల్తాఫ్, మా భాష, సుబ్బు వివధ హోదాల్లో వున్న తెలుగుదేశం పార్టీ అన్ని అనుబంధాల నాయకులు, కార్యకర్తలు.

# భూమిరెడ్డిని గెలిపించాలని ఎమ్మిగనూరులో ఎన్నికల ప్రచారం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మిగనూరు మండలంలోని సోగనూరు గ్రామంలో పర్యటించి గ్రామంలో గల పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించే విధంగా చేయాలని పట్టభద్రుల ఓటును అభ్యర్థిస్తున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ బి వి జయనాగేశ్వర రెడ్డి.

# పాఠశాలలు, కళాశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం లో భాగంగా రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీ,చైతన్య విద్యాసంస్థలు,శ్రీ రామ్ నగర్ బ్రాంచి,తాండ్ర పాడు బ్రాంచిలలో పట్టభద్రుల ఓటర్స్‌ల నిర్వహించిన సమావేశంలలో మీ అమూల్యమైన మొదటి ప్రాధన్యత ఓటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డిని ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్తించిన పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమములో టీడీపీ ఎమ్మెల్సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు సోమిషెట్టి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి , వేంకటేశ్వర్లు, పాణ్యం నియోజకవ్గ టీడీపీ ఎన్నికల పరిశీలకులు వెంకట రాజు,శివ సంభిరెడ్డి తదితరులు.

# యువతను ఓట్లు అడిగే హక్కు జగన్‌కు లేదు : పాలకుర్తి

నాలుగు సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం అయిన ఇచ్చారా తుగ్లక్ రెడ్డి. యువతను ఓట్లు అడిగే హక్కు జగన్‌కి లేదు. పచ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పాలకుర్తి టిక్కారెడ్డి కోరారు. రాష్టంలో నాలుగు సంవత్సరాల పరిపాలన లో వైయస్సార్ ప్రభుత్వం యువతకు ఒక్క ఉద్యోగం అయిన ఇచ్చాడా యువతను మోసము చేసి ఇప్పుడు ఓట్లు అడిగే హక్కు జగన్ మోహన్ రెడ్డి కి లేదు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి గారు అన్నారు వారు మంత్రాలయం లో పచ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. క్లష్టర్ ఇన్‌చార్జ్ యల్లారెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు భీమవరం నాగేశ్వరరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## హిందూపూర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

సత్యసాయి జిల్లా హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో ఉన్న 3వ,4వ వార్డులలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించుకుందాం

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని ఆమూరిబాలదాసు క్లస్టర్ పరిధిలోని 14వ డివిజన్ ఎలక్ట్రిసిటీ విజిలెన్స్ అధికారులను కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జివీఎస్ అమీర్ బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అమీర్ బాబు ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రభుత్వంలో ఉద్యోగస్తుల జిపిఎఫ్ ను కూడా జగన్మోహన్ రెడ్డికాచేశారని ఒకటవ తేదీ కూడా సక్రమంగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి జగన్ ప్రభుత్వం ఉందని అన్నారు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం హై స్కూల్, పాలసముద్రం గ్రేట్ వే స్కూల్, బూదిలి హై స్కూల్ నందు విరామ సమయంలో పట్టభద్ర ఉపాధ్యాయులను ఓట్ల అభ్యర్థిస్తున్న సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బికే పార్థసారథి ,నియోజకవర్గం అబ్జర్వర్ కటకం శెట్టి ప్రభాకర్ మండల నాయకులు.



హిందూపురం పట్టణంలోని కళాశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటు వేయమని అడుగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు.

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



కోనసీమ ప్రగతికి స్ఫూర్తిదాయకమైన సేవలందించిన ప్రజానాయకుడు. కోనసీమ నుండి ఢిల్లీ వరకు ఎదిగిన తెలుగుబిడ్డ బాలయోగి. భారతదేశ తొలి దళిత స్పీకర్‌గా పార్లమెంటుకే వన్నెతెచ్చిన బాలయోగి వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి









తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బచ్చుల అర్జునుడు కుటుంబాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అర్జునుడు అంత్యక్రియల్లో పాల్గొన్న చంద్రబాబు పాడె మోసి అంతిమ నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో అర్జునుడికి అంత్యక్రియలు జరిగించారు. అచ్చెన్నాయుడు, కేశినేని నాని, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శోకతప్త హృదయాలతో అంతిమ వీడ్కోలు పలికారు.

## అర్జునుడికి, బాలయోగికి టిడిపి నివాళులు



మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మరణానికి చింతిస్తూ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. అనంతరం దళిత ముద్దు బిడ్డ, ప్రజల మనిషి దివంగత జి.యం.సి బాలయోగి వర్ధంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళు లర్పిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనంద బాబు, జనార్ధన్, మద్దిరాల జోసెఫ్ ఇమ్మనియేలు(మాని), బుచ్చి రామ్ ప్రసాద్ గారు, రమణ, రాకేష్, హసన్ బాషా, పరుచూరి కృష్ణా, చప్పిడి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు దేవినేని శంకర్ నాయుడు, వల్లభనేని ప్రసాద్, దారపనేని నరేంద్ర బాబు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చులు అర్జునుడి అకాల మరణం పార్టీకి తీరని లోటు

### బాబు రాజేంద్రప్రసాద్



బచ్చుల అర్జునుడి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. మచిలీపట్నంలోని బచ్చుల అర్జునుడి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బచ్చులు అర్జునుడు లాంటి క్రమశిక్షణ, నిబద్ధత గల నాయకులు అరుదుగా ఉంటారని , పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో కష్టపడి పనిచేసే ఈ స్థాయికి వచ్చారని, ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటుగా మిగిలిపోతుందన్నారు. బచ్చుల అర్జునుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బీసీ సాధికార సగర అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజుల పాటి ఫణి, తెదేపా యువ నాయకులు వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పండి: తిక్కారెడ్డి



మంత్రాలయం: పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం మంత్రాలయంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు యువతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో వాగ్దానాలు చేసి సీఎం గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో బచ్చుల అర్జునుడికి నివాళులు



శాసన మండలి సభ్యులు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అగ్రనేత బచ్చుల అర్జునుడు మృతికి చల్లపల్లి మండల టీడీపీ నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈరోజు చల్లపల్లిలోని ఎన్టీఆర్ పార్కులో అర్జునుడు చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్ గా మచిలీపట్నం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన అర్జునుడు తెలుగుదేశం పార్టీలో తొలినుంచీ క్రియాశీలకంగా పనిచేస్తూ ఎన్నో పదవులు అధిష్టించి పార్టీ అభివృద్ధికి కృషిచేశారని నేతలు కొనియాడారు. బీసీ వర్గానికి చెందిన అర్జునుడు మృతిచెందటం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, తెలుగుమహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, మోర్ల ప్రసాద్, గోవాడ చంటి, పరిసె మౌళి, గొరిపర్తి సుబ్బారావు, మట్టా అశోక్ కుమార్, అనగాని నాగేశ్వరరావు, లక్ష్మణ్, రవి, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, షేక్ నభీ ఘోరి, వార్డు సభ్యులు అంబటి భువనేశ్వరరావు, షేక్ సిలార్ పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు రద్దు చేయడం దుర్మార్గమైన చర్య



అన్నా క్యాంటీన్ రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తణుకు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 146వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపు కొట్టిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను రద్దు చేసిందని అన్నారు.

## ప్రతి ఒక్కరికి బాలయోగి ఆదర్శం



ప్రతి ఒక్కరికి జిఎంసి బాలయోగి ఆదర్శమని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలయోగి వర్ధంతి సందర్భంగా బాలయోగి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన కులస్తులకు టిడిపి పార్టీలో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## పెట్టుబడుల సదస్సుపై ప్రభుత్వం బాకా

విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ జరుగుతోంది. జీ 20 దేశాల సదస్సు భారత్ ఆతిథ్య మిస్తోంది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా పలుచోట్ల ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తారు. విశాఖపట్నం సదస్సు విషయంలో వైసిపి సర్కారు ఉదర కొడుతోంది. పెట్టుబడుల విషయంలో జగన్ సర్కార్ ప్రజలను భ్రమల్లో ఉంచడానికి ప్రయత్నిస్తోంది. వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల ఒకవైపు రాష్ట్రంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోయింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఇలాంటి తరుణంలో పెట్టుబడులు ఎలా వస్తాయి? పరిశ్రమలు పెడితే ఉత్పత్తి అయ్యే సరుకులు కొనేదెవరు? ఇటువంటి బోలెడు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతుంటే పట్టించుకోకుండా ప్రేక్షకు పాత్ర పోషిస్తున్న జగన్ వాటి పునరుద్ధరణ విషయంలో పట్టించుకున్న దాఖలాలు లేవు. లేదా ప్రజలకు కొనుగోలు శక్తి పెంచే పారిశ్రామిక విధానం ఏదైనా రూపొందిస్తుందా? అంటే అది లేదు. ఏ పరిశ్రమను స్థాపించాలన్న ముందుగా అక్కడ ప్రజల ఆర్థిక స్థితిగతులపై సర్వే చేస్తారు. ఉత్పత్తి అయిన సరుకు కొనుగోలు చేసే శక్తి ప్రజలకు ఏ మేరకు ఉందో అంచనా వేస్తారు. ఆపై ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలు గురించి ఆలోచిస్తారు. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల అధిపతులు వీటిని ప్రాథమికంగా నిర్ధారణ చేసుకున్న తర్వాతనే ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంటారు. తర్వాత ఒప్పందం మేరకు నిర్ణీత వ్యవధిలో పరిశ్రమలు నెలకొల్పుతారు. ప్రజల సగటు ఆదాయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ప్రభుత్వం విధించే భారాలు పెరిగిపోయాయి. అమర్ రాజా వంటి ఎన్నో కంపెనీలు జగన్ సర్కార్ వేధింపులు భరించలేక వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి. వైసీపీ అధికారంలో వచ్చాక రాష్ట్రానికి ఒక కొత్త పరిశ్రమ కూడా రాలేదు. టీడిపి ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు చేసుకున్న లూలూ, టెంపుల్ టన్ కంపెనీలు వెనక్కి మరిలాయి. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు నామమాత్రం కావడం, కొత్త పరిశ్రమలు రాకపోవడంతో ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఎక్కడైనా పోర్టులు బిజీగా ఉంటే అక్కడ పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్నట్లు చెబుతుంటారు. రాష్ట్రంలో విశాఖపట్నం పోర్టు దిగుమతులు ఎగుమతులు లేక గోళ్లు గిల్లుకుంటుంది. రాష్ట్రంలో పరిశ్రమలు పురోగతి ఎలా ఉందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా దుగరాజుపట్నం లేదా రామాయపట్నంలో కేంద్రం భారీ పోర్టు నిర్మించాలి. దీనికి గండి కొట్టి సీఎం జగన్ తన తాబేదారుకు మినీ పోర్టుగా దాన్ని అప్పగించారు. త్వరలో భావనపాడు కూడా ఎవరి జేబులోకి వెళుతుంది. రాయలసీమలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం 400 ఎకరాలు సేకరించి ఆదానికి అప్పగించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమయ్యే ప్యానల్సును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఓవర్ ఇన్వాయిస్‌లో ప్రాజెక్ట్ వ్యయం ఒకటికి పదింతలు అధికంగా చూపిస్తారు. రూపాయి పెట్టి పది రూపాయలు బ్యాంకు రుణం తీసుకుంటారు. దీన్ని ప్రకారం విద్యుత్ కొనుగోలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారు. తర్వాత కథ మామూలే నీకింత నాకింత (క్విడ్ ప్రో) పద్ధతిలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు జరుగుతాయి. అంతిమంగా షాక్ కొట్టేది సామాన్య ప్రజలకే. ఇటువంటి బోగస్ పెట్టుబడుల వస్తే అవి ప్రజలను పీల్చి పిప్పిచేస్తాయ నడంలో సందేహం లేదు.

# విశాఖ పారిశ్రామిక సదస్సు ఒక ఎన్నికల స్టంట్ మాత్రమే

జగన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని తన అవినీతికి, లూటీకి ఒక అవకాశంగా మార్చుకున్నాడు. విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో వేలాది కోట్ల రూపాయల కాంట్రాక్టులను తన బినామీలకు, అస్మదీయులకు కట్టబెడుతూ సొంత లాభం చూసుకుంటూ విద్యుత్ వినియోగదారులను బలిచేస్తున్నాడు. 2021-22 వార్షిక సంవత్సరంలో డిస్కంలు కొనుగోలు చేసిన విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటును 2023-24 లో వసూలు చేసుకునేందుకు ఏపీఈఆర్సీ డిస్కంలకు అనుమతి ఇవ్వడం దుర్మార్గం. రూ.3,082 కోట్ల సర్దుబాటు ఛార్జీలతో కలిపి మరో రూ.456 కోట్ల సరఫరా నష్టాలను కూడా వినియోగదారుల నుంచి వసూలు చేయాలనుకోవడం అన్యాయం, అక్రమం. ఇప్పటికే 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి, అవసరం లేకున్నా హిందుజాకు చెల్లించేందుకు రూ.1,234 కోట్లు చెల్లించి వినియోగదారులపై రూ.49,106 కోట్ల భారాలు మోపారు. అంతేకాకుండా తన బినామి కంపెనీ అయిన షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కు రూ.2,629 కోట్లు విలువైన బిల్లులు చెల్లించారు. దీంతో జగన్ రెడ్డి నాలుగేళ్లలో ప్రజలపై మోపిన మొత్తం భారాలు రూ.55,273 కోట్లకు చేరుకున్నాయి.

**వినియోగదారులపై ఇన్ని భారాలు మోపడానికి కారణం ఏంటి?**

జగన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ డిస్కంలు తిరిగి లేవలేని అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. 2019 లో టీడిపి అధికారం దిగిపోయే నాటికి రూ.18,022 కోట్ల అప్పులు ఉన్న డిస్కంలు 2022 డిసెంబర్ నాటికి అవి రూ.50,004 కోట్లకు చేరుకున్నాయి. అంటే, జగన్ రెడ్డి మూడున్నరేళ్లలో రూ.31,981 కోట్లు డిస్కంల పేరుతో అప్పులు చేశారు. ప్రభుత్వం డిస్కంలకు సబ్సిడీ బకాయిలు రూ.31,277 కోట్లు చెల్లించాలి. 2019-22 మధ్య కాలంలో బహిరంగ మార్కెట్ లో రూ. 12,200 కోట్లుకు విద్యుత్ కొనుగోలు చేశారు. కొనుగోళ్లలో కమీషన్ల కోసం రూ.60 వేలు ఖరీదు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను రూ.1.30 వేలు పెట్టి షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ నుంచి కొన్నారు. మూడున్నరేళ్లలో కేవలం షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కు రూ.2,629 కోట్లు విలువైన బిల్లులు చెల్లించారు. హైదరాబాద్ లో ఉన్న హిందుజా భూములను జగన్ రెడ్డికి క్విడ్ ప్రోకోలో కట్టబెట్టేందుకు ప్రభుత్వం ఆ కంపెనీకి అవసరం లేకున్నా రూ.1234 కోట్లు అప్పు తెచ్చి చెల్లిస్తోంది. జగన్ రెడ్డి లూటీ, అవినీతికి విద్యుత్ వినియోగదారులు బలి అవ్వాలా? డిస్కంలకు చెల్లించాల్సిన ప్రభుత్వ బకాయిలపై ఈఆర్సీ దృష్టిపెట్టకుండా వినియోగదారులపై భారాలు



మోపడం ఎంతవరకు న్యాయం?

**విద్యుత్ రంగానికి జగన్ రెడ్డి చేసిందేమిటి:**

నాలుగేళ్లలో విద్యుత్ రంగానికి జగన్ రెడ్డి చేసిందేమిటి? విశాఖ పారిశ్రామిక సదసులో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విద్యుత్ రంగంపై అవాస్తవాలు వినిపించే ప్రయత్నం చేశాడు. గ్రీన్ ఎనర్జీ గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు. చంద్రబాబునాయుడు ఐదేళ్లలో 14,655 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నెలకొల్పి ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి తీసుకెళ్లాడు. అందులో 7 వేల మెగావాట్ల సోలార్, విండ్ విద్యుత్ ప్లాంట్లను నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడిది. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లపై దాడులు చేయించాడు. మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేశారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించారు. సోలార్, విండ్ పీపీఏలను రద్దు చేశాడు. వారు సరఫరా చేసిన విద్యుత్ కు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చింది. రెన్యువబుల్ ఎనర్జీలో రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉండగా నేడు అధమ స్థానానికి పడిపోయింది. ప్రపంచ దేశాల ముందు మనం తలదించుకోవాల్సి వచ్చింది. ఏకంగా జపాన్ అంబాసిడర్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి ఇటువంటి చర్యలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని వాపోయారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని లోటులోకి నెట్టాడు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ కోతలు. మన అవసరాల కోసం ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనాల్సిన దుర్భర పరిస్థితి. వినియోగదారులకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రమే. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంటు 6-7 గంటలు కూడా ఇవ్వడం లేదు.

**రాష్ట్రానికి పరిశ్రమలు ఏ విధంగా వస్తాయి?**

విద్యుత్ ఛార్జీలు పెంచి పవర్ హాలిడేలు ప్రకటిస్తే పరిశ్రమలు వస్తాయా? హైటెన్షన్ III(c) కేటగిరిలోని ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ కు ఎన్నో ఏళ్ల నుంచి ఇస్తున్న విద్యుత్ రాయితీలను తొలగించాలని డిస్కంలు 2023-24 వార్షిక ఆదాయ వ్యయ నివేదికల్లో ప్రతిపాధించాయి. ఫెర్రో అల్లాయ్ పరిశ్రమలు, పివి ఇగ్నాట్స్, సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలు, పాలీ సిలికాన్ ఇండస్ట్రీలు, ఐరన్, అల్యూమినియం లాంటి తదితర భారీ పరిశ్రమలకు రాయితీలు తొలగించడం పరిశ్రమలను ఆహ్వానించడమా? పారిశ్రామిక అభివృద్ధి జరగాలని ఏ ప్రభుత్వమైనా పరిశ్రమల ఏర్పాటుకు పెద్దపీట వేస్తుంది, రాయితీలు ఇస్తుంది. పరిశ్రమలు వస్తే వందలు, వేలాదిమందికి ఉపాధి లభిస్తుంది. మెరుగైన జీవన ప్రమాణాలతో సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతుంది. కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసిన చరిత్ర జగన్ రెడ్డి ప్రభుత్వంది.

**విశాఖ పారిశ్రామిక సదస్సు ఒక ఎన్నికల స్టంట్ మాత్రమే:**

నాలుగేళ్లు తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోయిన జగన్ రెడ్డి ఎన్నికలు వస్తున్నాయని మేలుకుని పారిశ్రామిక సదస్సుల పేరుతో మరో మోసానికి తెరలేపారు. యువతను మరోసారి నమ్మించి గొంతు కోయాలనుకుంటున్నాడు. కానీ, జగన్ రెడ్డిని యువత ఎన్నటికీ నమ్మదు. ఏపీలో యువతకు ఉపాధి అవకాశాల లేక నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఈ) వారు ఇచ్చిన నివేదిక ప్రకారం నవంబర్ 2022 నాటికి నిరుద్యోగం 9.0 శాతంకు చేరుకుంది. ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక ఆంధ్రప్రదేశ్ లో గత మూడేళ్లలో 21,575 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి రామేశ్వర్ తేలి 19.12.2022 న వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సీమెన్స్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన 40 స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల ద్వారా 2 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి 64 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. అలాంటి స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల్లో అవినీతి జరిగిందని వాటిని నిర్వీర్యం చేసాడు. ఒక్క కొత్త స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కూడా రాష్ట్రంలో పనిచేయడం లేదు.

**కిమిడి కళావెంకట్రావు**
**మాజీ విద్యుత్ శాఖా మాత్యులు**

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వం బిసిలపై మొసలి కన్నీరు కారుస్తుంది. బిసి భవన్‌కు ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టింది. బిసిలపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు. బిసిలంతా ఏకమై రాక్షస ప్రభుత్వంపై పోరాటం చేసి బిసిలను రక్షించుకోవాలి.

– కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



# గంజాయి, మాదకద్రవ్యాలపై పోలీసులు నిఘా పెట్టాలి: పయ్యావుల కేశవ్



ఏపీ పోలీసులు రాజకీయా పార్టీలపై నిఘా పెట్టడం మానేసి, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని టీడీపీ శాసనసభ్యులు, పీ.ఏ.సీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. పోలీస్ యూనిఫామ్ గౌరవాన్ని పెంచి, ఖాకీచొక్కా గర్వపడేలా చేసింది చంద్రబాబు, టీడీపీప్రభుత్వాలే అన్నారు. పోలీస్ వ్యవస్థలోని కొందరు అధికారుల ఓవరాక్షన్‌నే టీడీపీ తప్పుపడుతోందన్నారు. యువగళం యాత్రలో లోకేశ్‌ను, ప్రజల్లోకి వెళ్తున్న ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబుని అడ్డుకోవడానికి ఈ ప్రభుత్వం పోలీస్ శాఖనే యథేచ్ఛగా ఉపయోగిస్తోందనే వాస్తవాన్ని పోలీస్ వ్యవస్థ గుర్తించాలన్నారు. యువగళంలో లోకేశ్ మైక్ తో మాట్లాడకూడదు.. స్టూల్ పై నిలబ డకూడదు, ఆఖరికి కనీసం ప్రజలకు అభివాదం చేయకూడదు అనే స్థాయికి పోలీసులు వచ్చారని మండిపడ్డారు. టీడీపీనేతలు పోలీసులపై యుద్ధం చేస్తున్నట్లు వారిని ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నట్లు ప్రభుత్వంలోని పెద్దలు కొందరు ప్రచారంచేస్తున్నారన్నారు.ఖాకీదుస్తులు వేసుకున్న ప్రతిఒక్కరూ మదనపడే పరిస్థితిని వైసీపీప్రభుత్వం కల్పించిందన్నారు. ఎండనక, వాననక, కుటుంబాలను కూడా పట్టించుకోకుండా, విధి నిర్వహణే ధ్యేయంగా పని చేసే కానిస్టేబుళ్లే నిజమైన పోలీసులన్నారు. మాకు సంబంధించినంత వరకు ఫేస్ ఆఫ్ ది పోలీస్ కానిస్టేబుళ్లే. డీజీపీ కేవలం బాస్ ఆఫ్ ది పోలీస్ మాత్రమే. పోలీస్ యంత్రాంగాన్ని టీడీపీ గౌర వించిన విధంగా మరేపార్టీ గౌరవించ లేదన్నారు. కొందరు పోలీస్ అధికారులే జగన్ ప్రభుత్వంలో ఐపీఎస్ చట్టాలకు విరుద్ధంగా పనిచేస్తూ, మొత్తం పోలీస్ వ్యవస్థకే కళంకం తీసుకొస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ఎప్పుడూ పోలీసుల్ని శత్రువులగా చూడలేదన్నారు. రాష్ట్రం గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు కేరాఫ్ గా మారిందన్న జాతీయ, అంతర్జాతీయ నివేదికలపై, పొరుగురాష్ట్ర పోలీస్ అధికారుల వ్యాఖ్యలపై చిత్తూరుఎస్పీ, డీజీపీ ఏం సమాధా నం చెబుతారని ప్రశ్నించారు. పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి దొరకడం, విద్యార్థులు జీవితాలు మత్తుకు బలికావడంపై నిన్న లోకేశ్ మాట్లాడారు. దానిపై ఆయన అసత్యాలు, అవాస్తవాలు చెప్పారంటున్నారు. పా ఠశాలలో గంజాయి ప్యాకెట్లు దొరకడం, ఆ ప్యాకెట్ల తాలూకా వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది నిజమో, కాదో చిత్తూరు ఎస్పీ సమాధానం చెప్పాలన్నారు. గంజాయిసాగు, సరఫరా, విక్రయాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందనేది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పొరుగురాష్ట్రాల పోలీస్ అధికారులు తమ రాష్ట్రాల్లోకి ఏపీ నుంచే గంజాయి వస్తుందని బహిరంగంగానే చెబుతున్నారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంపై ప్రజలకు నమ్మకం కలగాలన్నారు. రాజకీయపార్టీలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించి, సమాజాన్ని మత్తులో జోగేలా చేస్తున్న అరాచకశక్తుల ఆటకట్టించాలన్నారు. గంజాయి సాగు అనేది రాత్రికిరాత్రి జరిగేదికాదు. పోలీస్ శాఖ నిఘామొత్తం రాజకీయపార్టీలు, ఆపార్టీ కార్యకలాపాలు, కదలికలపై ఉంటే సమాజంలోకి గంజాయి, మాదకద్రవ్యాలు రాక ఏమవుతాయి? సమాజానికి చీడపురుగుల్లా మారిన వ్యవస్థలపై పోలీస్ శాఖ నిఘాపెడితే, గంజాయి, మాదకద్రవ్యాలవ్యాప్తి అరికట్టగలుగతుందన్నారు. పాఠశాలల్లో చదివే బడుగు, బలహీనవర్గాలు, దళితులబిడ్డల్ని కూడా తమ గంజాయి వ్యాపారానికి బలిచేస్తున్న దుర్మార్గుల్ని, వారికి కొమ్ముకాస్తున్న అధికారపార్టీని నిలువరించే సత్తా, నిరోధించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా అని చిత్తూరు ఎస్పీని, డీజీపీని ప్రశ్నించారు.

## జగన్‌కు ధైర్యం ఉంటే ఎన్నికలకు రావాలి: పుల్లారావు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే ఇప్పుడే ఎన్నికలకు రావాలని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తులపై ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 151 ఎమ్మెల్యేలకు సీట్లు ఉంటాయని ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. టీడీపీతో పొత్తుకు చాలా పార్టీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. జగన్‌కు ధైర్యం ఉంటే ఉద్యోగుల జీతాలు ఒకటవ తారీఖున ఇవ్వాలన్నారు. వైసీపీకి దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. రైతు భరోసా కేంద్రాలు కాదు రైతు దగా కేంద్రలను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. మంత్రుల హడావుడి పర్యటన తప్ప రైతులకు ఒరిగిందేమిలేదన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో కోట్లు దోచుకున్నారని.. టిడ్కో ఇల్లు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పేదవారికి జగన్ ప్రభుత్వం గుదిబండగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పేదవారు బ్రతకలేని పరిస్థితి ఉందని పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

## విశాఖ సమ్మిట్ కేవలం ఎన్నికల స్టంటే: నిమ్మల



సీఎం జగన్ విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సమ్మిట్ పారిశ్రామిక పెట్టుబడల కార్యక్రమం కేవలం ఎన్నికల షో మాత్రమే అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో నిర్వహిస్తున్న సమ్మిట్ కేవలం ఎన్నికల షో అని అభిప్రాయపడ్డారు. ఎంతో మంది పారిశ్రామివేత్తాలను బెదిరించి ఏపీ నుంచి పంపించేశారన్నారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు ఇవ్వలేని స్థితి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. ఏపీలో పెట్టుబడుల లేక ఆస్తుల విలువ తగ్గిపోయిందన్నారు అదేవిధంగా తెలంగాణ ఆస్తుల విలువ పెరిగిందన్నారు. జీతాలు సరిగా ఇవ్వలేని స్థితిలో పారిశ్రామికవేత్తాల వస్తారని ఆశించడం లేదన్నారు. వెంకటేశ్వరుని ఆశీస్సులతో ఏపీకు పూర్వవైభవం రావాలని, భావితరాలకు మంచి భవిష్యత్ రావాలని, అది కేవలం చంద్రబాబు ద్వారానే సాధ్యమవుతుందన్నారు.

## రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న జగన్ : కోడెల శివరాం



ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలను రోజు రోజుకి మభ్యపెడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోసం చేస్తున్నారని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలో శుక్రవారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం హాజరయ్యారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్వగ్రామమైన కండ్లకుంట గ్రామానికి తమ అభిమాన నాయకుని కుమారుడు డాక్టర్ కోడెల శివరాం రాకపట్ల గ్రామంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు.

## చిరంజీవిరావు విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: రామకృష్ణారెడ్డి



తెలుగుదేశం పార్టీ బలపరిచిన చిరంజీవిరావు విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవిరావు విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక టిడిపి హయంలో అందించిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి చేపట్టిన నిరుద్యోగ భృతి ఎక్కేసి నిరుద్యోగుల నెత్తిన టోపీ వేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పటేక కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదన్నారు. దాంతో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదన్నారు. ఈ కార్యక్రమం లో నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థికే మా మద్దతు : టిడిపి

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరవల్లి చంద్రశేఖర్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకటించారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ఏలూరు, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, తోట సీతారామలక్ష్మి, కేఎస్ జవహర్ మాట్లాడుతూ చంద్రశేఖర్‌ను గెలిపించేందుకు టిడిపి శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ అనుసరిస్తున్న ఒంటెత్తు పోకడలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం వల్ల గ్రామాలను అభివృద్ధి చేయలేని స్థితిలో ప్రజాప్రతినిధులు ఉన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, నాయకులు పాలి ప్రసాద్, కరణం పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో బీజేపీ పాలన మరోసారి తీసుకువచ్చేందుకు పార్టీ ఢిల్లీ నేతలు తీవ్ర కసరత్తు సాగిస్తున్నారు. పార్టీకి పలుకుబడి లేని మైసూరు ప్రాంతంలో బీజేపీ సీట్లను పెంచుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి



# స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ : క్వాడ్ మంత్రుల పునరుద్ఘాటన



న్యూఢిల్లీ - జి-20 దేశాల సన్నాహక సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న క్వాడ్ విదేశాంగ మంత్రులు పరస్పరం తమ సమస్యలపై చర్చలు జరిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న చైనా దృఢత్వంపై ప్రపంచవ్యాప్త ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జపాన్ విదేశాంగ మంత్రి యోషిమాసా హయాషి, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో భారత్ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చర్చలు జరిపారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రులు ఉచిత, బహిరంగ ఇండో-పసిఫిక్ కోసం సమూహ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఇది చట్ట నియమాలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించే సూత్రాలకు బలంగా మద్దతు ఇస్తుందని చెప్పారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్వాడ్ విదేశాంగ మంత్రులు ఇండో-పసిఫిక్‌లో పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. "మేము స్వేచ్ఛ, చట్ట పాలన, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, బలవంతం, నావిగేషన్, ఓవర్‌ఫ్లైట్, స్వేచ్ఛను ఆశ్రయించకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవడం, యథాతథ స్థితిని మార్చడానికి ఏదైనా ఏకపక్ష ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తామని, ఇండో-పసిఫిక్ ప్రాంతం, వెలుపల శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఇవి చాలా అవసరమని ఉమ్మడి ప్రకటన పేర్కొంది. క్వాడ్ ప్రాంతీయ, ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తిగా పనిచేస్తోందని, దాని సానుకూల, నిర్మాణాత్మక ఎజెండా ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంత ప్రాధాన్యతల ద్వారా ఇది మార్గనిర్దేశం చేయబడుతుందని విదేశాంగ మంత్రులు చెప్పారు. ఆరోగ్య భద్రత, వాతావరణ మార్పు, స్వచ్ఛమైన ఇంధన పరివర్తన, క్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ వంటి సమకాలీన సవాళ్లపై ఆచరణాత్మక సహకారం ద్వారా దేశాలు ఈ ప్రాంతానికి మద్దతు ఇవ్వాలని క్వాడ్ ప్రకటన పేర్కొంది.

## గవర్నర్ ప్రసంగంలో మై గవర్నమెంట్ అనొద్దు : పంజాబ్ కాంగ్రెస్

పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ తన ప్రసంగంలో 'మై గవర్నమెంట్' అనే పదబంధాన్ని ఉపయోగించవద్దని ప్రతిపక్ష నేత పర్తాప్ సింగ్ బజ్వా కోరడంతో అధికార ఆప్, ప్రతిపక్ష కాంగ్రెస్ బెంచ్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆయన్ని పాలకపక్షం గుర్తించలేదని కాంగ్రెస్ సభ్యులు వాదించారు. శుక్రవారం బడ్జెట్ సమావేశాల మొదటి రోజు గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించినప్పుడు, కాంగ్రెస్ నాయకుడు బజ్వా పురోహిత్‌ను అడ్డుకున్నారు. తన ప్రసంగంలో 'మై గవర్నమెంట్' అనే పదబంధాన్ని ఉపయోగించవద్దని సూచించారు. "ఈ ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించడం లేదు," అని బజ్వా పురోహిత్‌తో అన్నారు. ఆప్ ప్రభుత్వం రాజ్‌భవన్‌ల మధ్య జరిగిన గొడవను ప్రస్తావించారు. ఈ దశలో ముఖ్యమంత్రి మాన్ జోక్యంచేసుకుని 'మై గవర్నమెంట్' అనాలని కోరడంతో గవర్నర్ అలాగే చెప్పారు. తరువాత కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎమ్మెల్యే తనయుడు

లంచం తీసుకుంటూ పట్టుబడిన కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే కుమారుడి ఇంట్లో సోదాలు జరిపిన తర్వాత సుమారు ఆరు కోట్ల రూపాయల విలువైన నగదు దొరికిందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది చివర్లో జరిగే ఎన్నికలకు ఓటర్లను ప్రలోభపెట్టేందుకే ఈ నగదు పోగుచేశారని వారు చెప్పారు. లోకాయుక్త అవినీతి నిరోధక విభాగం - రాష్ట్ర అంబుడ్స్‌మెన్ - బీజేపీ ఎమ్మెల్యే మాదాల్ విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ మాదాల్ ఇంటిపై దాడి చేసి భారీ నగదు కనుగొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. దావణగెరె జిల్లాలోని చన్నగిరికి చెందిన ఎమ్మెల్యే మాదాల్ విరూపాక్షప్ప, ప్రసిద్ధ మైసూర్ శాండల్ సబ్బును తయారు చేసే ప్రభుత్వ యాజమాన్యంలోని కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ (కెఎస్‌డిఎల్)కి ఛైర్మన్. అతని కుమా రుడు బెంగళూరు నీటి సరఫరా, మురుగునీటి బోర్డు (బీడబ్ల్యుఎస్ఎస్‌బీ)లో చీఫ్ అకౌంటెంట్. గురువారం నాడు కర్ణాటక లోకాయుక్త అధికారులు విరూపాక్షప్ప కుమారుడిని కెఎస్‌డిఎల్ కార్యాలయంలో 40 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకుని అరెస్టు చేశారు. కార్యాలయంలో కనీసం 1.75 కోట్ల విలువైన మూడు బ్యాగుల నగదు లభించిందని, వాటిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. 2008-బ్యాచ్ కర్ణాటక అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అధికారి ప్రశాంత్ మదాల్, సబ్బు, ఇతర డిటర్జెంట్ల తయారీకి ముడిసరుకు కోసం ఒక కాంట్రాక్టర్ నుండి 81 లక్షల చెల్లింపును డిమాండ్ చేయడంతో తమకు ఫిర్యాదు అందిందని అంబుడ్స్‌మన్ చెప్పారు. అంబుడ్స్‌మన్ స్వతంత్ర దర్యాప్తు జరుపుతారని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు.

## గోడదూకి షారుఖ్ ఇంట్లోకి ఇద్దరు ప్రవేశం

గుజరాత్‌కు చెందిన ఇద్దరు యువకులు గురువారం తెల్లవారు జామున బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్ బంగ్లా 'మన్నత్' బయటి గోడ దూకి లోపలికి ప్రవేశించినందుకు వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాంద్రా పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం, 19,20సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు బంగ్లా ప్రాంగణంలోకి ప్రవేశించిన తర్వాత విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వారిని పట్టుకున్నారు. విచారణలో తాము గుజరాత్ నుంచి వచ్చామని, నటుడిని కలవాలనుకుంటున్నామని పోలీసులకు చెప్పారు. వారిపై భారత శిక్షాస్మృతి కింద అతిక్రమణ, ఇతర సంబంధిత నేరాల కేసు నమోదు చేశారు.

## సోనియా గాంధీకి జ్వరం

### గంగారామ్‌లో చికిత్స



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జ్వరం కారణంగా ఇక్కడి సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరినట్లు వైద్యులు శుక్రవారం తెలిపారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి విడుదల చేసిన హెల్త్ బులెటిన్ పేర్కొంది. ఆమె గురువారం ఆసుపత్రిలో చేరినట్లు ఆసుపత్రి అధికార ప్రతినిధి తెలిపారు. చెస్ట్ మెడిసిన్ విభాగం సీనియర్ కన్సల్టెంట్ అరూప్ బసు బృందం పర్యవేక్షణలో గాంధీ ఆసుపత్రిలో చేరినట్లు సర్ గంగా రామ్ హాస్పిటల్ ట్రస్ట్ సొసైటీ ఛైర్మన్ డిఎస్ రాణా తెలిపారు.

# 7న సంగ్మా పదవీ ప్రమాణం



మేఘాలయ ముఖ్యమంత్రి పదవికి కాన్రాడ్ సంగ్మా శుక్రవారం రాజీనామా చేశారు. గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడగా మెజారిటీకి కేవలం మూడు స్థానాలు మాత్రం అవసరమయ్యే విధంగా ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీ 27 స్థానాలు సాధించి అసెంబ్లీలో పెద్దపార్టీగా అవతరించింది. గతంలో మాదిరిగానే బీజేపీ మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే మంగళవారం ఏడో తేదీన ఆయన మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన పదవీ సీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు.

## కాంగ్రెస్‌కు ఊపిరిచ్చిన ఉప ఎన్నికలు



గురువారం వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు ఊపిరినిచ్చాయి. మహారాష్ట్ర పూణేలో జరిగిన కస్బా పేత్ అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి రవీంద్ర ధంగేకర్ తన విజయాన్ని తన మద్దతుదారులతో జరుపుకుంటున్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో పేలవమైన ప్రదర్శన ఉన్నప్పటికీ ఐదు రాష్ట్రాల్లోని ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల ఫలితాలు గురువారం ప్రకటించారు. కాంగ్రెస్ ఆనందించడానికి కారణం ఉంది. ఆరు స్థానాల్లో పార్టీ మూడు స్థానాలు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని సాగర్‌దిఘి, మహారాష్ట్రలోని కస్బా పేత్‌లలో విజయాలు అత్యంత ముఖ్యమైనవి. సాగర్‌డిఘిలో, సీపీఐ(ఎం) మద్దతుతో బేరాన్ బిస్వాస్ దాదాపు 23,000 ఓట్ల తేడాతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన దేబాశిష్ బెనర్జీని ఓడించారు. 51 ఏళ్ల క్రితం 1972లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చివరిసారిగా కాంగ్రెస్ ఈ స్థానాన్ని గెలుచుకుంది. 1977 నుంచి 2006 వరకు సీపీఐ(ఎం) ఈ స్థానాన్ని గెలుచుకోగా 2011 నుంచి తృణమూల్ ఆ స్థానాన్ని ఆక్రమించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



చైనా ప్రయోగశాల నుంచే కరోనా వైరస్ లీకైందని నేను నమ్ముతున్నా. ఇతర ఆధారాలు, నాకున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం నిర్దిష్టమైన అవసరం కోసం వైరసను లీక్ చేశారు.

- చైనా వైరాలజిస్ట్, ప్రజా వేగు లీ-మెంగ్ యాన్

# ఉక్రెయిన్, తైవాన్, కొరియా సైనికసాయం.. అమెరికా జాబితాలోకి సోమాలియా



మొన్న ఉక్రెయిన్, నిన్న తైవాన్, నేడు సోమాలియా... ఇలా అమెరికా ఆయుధాలు సరఫరా చేసే దేశాల జాబితాలోకి రోజుకో దేశం చేరుతోంది. ప్రస్తు తం సోమాలియాకు ఆయుధ సాయాన్ని పెంచాలని అమెరికా భావిస్తోంది. అంతేగాక, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఉక్రెయిన్‌కు ఇతోధికంగా సాయం చేస్తున్న అమెరికా మరింత సాయాన్ని అడక్కుండానే ప్రకటించేస్తోంది. నేడో రేపో ఉక్రెయిన్‌కు మరింత సాయాన్ని అందించే దిశలో అడుగులు వేస్తోంది. ఇప్పుడు సోమాలియాకు అల్ ఖైదాను దృష్టిలో పెట్టుకుని మిలిటరీ సాయాన్ని మరింత పెంచుతున్నామని అమెరికా ప్రకటించింది. ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన అల్-ఖైదా నెట్‌వర్క్ అని యుఎస్ పిలిచే దానితో పోరాడడంలో దేశం విజయం సాధించినందున సోమాలియాకు అమెరికా సైనిక సహాయాన్ని పెంచుతోంది. 61 టన్నుల ఆయుధాలు, మందుగుండు సామాగ్రి రెండురోజుల క్రితం మొగడిషుకి చేరుకున్నాయి. ఆగస్టు నుంచి డజన్ల కొద్దీ కమ్యూనిటీలను తిరిగి స్వాధీనం చేసుకున్న అల్-షబాబ్ తీవ్రవాదులకు వ్యతిరేకంగా సోమాలియా నేతృత్వంలోని చరిత్రాత్మక సైనిక దాడికి మద్దతిస్తున్నట్లు అమెరికా ఒక ప్రఅకటనలో తెలిపింది. ఇతర ప్రముఖ భద్రతా భాగస్వాములు ఖతార్, టర్కీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్‌లతో ఒక ప్రత్యేక సంయుక్త ప్రకటనలో ఐక్యరాజ్యసమితి భద్రతామండలి దేశంపై ఆయుధ నిషేధాన్ని ఎత్తివేయడానికి అనుమతించే ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిర్వహించడానికి సోమాలియా చేస్తున్న ప్రయత్నాలకు తాము మద్దతు ఇస్తామని యుఎస్ తెలిపింది. సోమాలియా అధ్యక్షుడు హసన్ షేక్ మొహముద్ ప్రభుత్వం గత సంవత్సరం వేలాది అల్-షబాబ్ తీవ్రవాదులపై 'సంపూర్ణ యుద్ధం' ప్రకటించింది. దశాబ్దకాలంగా దేశంలోని కొన్ని ప్రాంతాలను వారు నియంత్రించారు. మిలియన్ల డాలర్లు దోపిడీ చేస్తూ విధ్వంసకర దాడులను నిర్వహించారు. దేశంలోని అత్యంత దారుణమైన కరువు పరిస్థితుల మధ్య అల్-షబాబ్ కఠినమైన నిర్ణయాలను సోమాలియా ప్రభుత్వం త్వరగా స్పందించింది. ఇప్పుడు పొరుగు దేశాలైన ఇథియోపియా, కెన్యా, జిబౌటీ సంయుక్త 'శోధన మరియు నాశనం' సైనిక ప్రచారానికి అంగీకరించాయి. అమెరికా బలగాలను ఉపసంహరించుకోవాలన్న తన పూర్వీకుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాన్ని అధ్యక్షుడు జో బైడెన్ తిప్పికొట్టిన తర్వాత అమెరికా సోమాలియాలో 450 మంది సైనిక సిబ్బంది ఉన్నట్లు అంచనా. సోమాలి దళాలకు డ్రోన్ దాడులు, నిఘా, శిక్షణతో బహుళజాతి ఆఫ్రికన్ యూనియన్ దళానికి అమెరికా మద్దతు ఇస్తుంది.

## పిల్లల్ని చంపిన 16 యేళ్లకు అనాయాస మరణం

దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కేసులో తన ఐదుగురు పిల్లలను హత్య చేసిన బెల్జియన్ మహిళ, వారు హత్య చేసిన 16 సంవత్సరాల తర్వాత ఆమె అభ్యర్థన మేరకు అనాయాసంగా మరణించారని ఆమె న్యాయవాది గురువారం తెలిపారు. 2007 ఫిబ్రవరి 28న భర్త ఇంటలేని సమయంలో జెనీవీవ్ లెర్మిట్ అనే గృహిణి వంటగది కత్తితో మూడు నుంచి 14 సంవత్సరాల వయస్సు గల తన కుమారుడు, నలుగురు కుమార్తెల గొంతులు కోసింది. ఆ తర్వాత ఉరేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించి విఫలమైంది. 2008లో లెర్మిట్‌కి జీవిత ఖైదు విధించారు. 2019లో మానసిక ఆసుపత్రికి తరలించారు. 56 ఏళ్ల న్యాయవాది నికోలస్ కోహెన్ మంగళవారం తన క్లయింట్ అనాయాస ద్వారా మరణించిందని స్థానిక మీడియాకు తెలిపారు. బెల్జియన్ చట్టం ప్రజలు 'భరించలేని' మానసిక బాధతో బాధపడుతున్నారని భావిస్తే, శారీరకంగా మాత్రమే కాకుండా నయం చేయలేని బాధలను అనాయాసంగా మార్చడానికి అనుమతిస్తుంది. 2007లో జరిగిన ఐదు హత్యలు మరియు తదుపరి విచారణ బెల్జియంను కుదిపేసింది. బెల్జియంలో గత సంవత్సరం 2,966 మంది అనాయాస ద్వారా మరణించారు. ఇది 2021 తో పోలిస్తే 10 శాతం ఎక్కువ అని అధికారులు తెలిపారు.

## అమెరికా బ్లాక్ లిస్టులో మరో 37 చైనా, రష్యా కార్యకలాపాలు

వాషింగ్టన్: జాతీయ భద్రత లేదా విదేశాంగ విధానపరమైన ఆందోళనలు కలిగిస్తున్న వారి కార్యకలాపాలను పేర్కొంటూ అమెరికా వాణిజ్య విభాగం 37 ఎంటిటీలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చింది. వీటిలో రష్యా సైన్యానికి చేసిన విరాళాలు, చైనా సైన్యానికి మద్దతు, మయన్మార్, చైనాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలో ప్రమేయం ఉన్నాయి. ఈ చర్య అమెరికా ప్రభుత్వం వారి లావాదేవీలను పరిశీలించడానికి వీలు కల్పిస్తుంది.

## ఇరాన్ క్షిపణులు స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ నావికాదళం

ఇరాన్ నుంచి యెమెన్‌కు వెళ్తున్నట్టు బావిస్తున్న క్షిపణులను బ్రిటిష్ నావికాదళం స్వాధీనం చేసుకుంది. చిన్న పడవలో బాలిస్టిక్ క్షిపణి, యాంటీ ట్యాంక్ క్షిపణులు, రెక్కలను స్వాధీనం చేసుకున్నట్లు బ్రిటన్ అధికారులు గురువారం తెలిపారు. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో తాజాగా ఇటువంటి ఇది జరిగింది. పాశ్చాత్య దేశాలు ఇరాన్‌పై ఒత్తిడి పెంచడంతో ఈ ప్రాంతంలో ఫ్రెంచ్, అమెరికా బలగాల సాయంతో రాయల్ నేవీ ఇరాన్ నుంచి తరలిస్తున్న ఆయుధాలు స్వాధీనం చేసుకుంది. గతంలో కంటే యురేనియాన్ని ఆయుధాల్లో వినియోగించే స్థాయి పెరిగింది. ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తులు అరబ్ ప్రపంచంలోని అత్యంత పేద దేశమైన యెమెన్‌ను ఇందుకు ఉపయోగించుకుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం సంభవించినా యెమెన్‌ను తరుచుగా వాడుకోవడం సర్వసహజమైంది. ఇప్పుడు ఉక్రెయిన్‌తో యుద్ధ సమయంలో కూడా రష్యాకు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేయడంలో యెమెన్ కీలకంగా మారింది. గత నెల 23న ఇరాన్ నుంచి వస్తున్న కార్గోతో కూడిన మోటార్‌బోట్‌ను అమెరికన్ విమానం గుర్తించింది. అయితే దీన్ని గుర్తించడంలో రాయల్ నేవీ విఫలమైంది. పడవ తిరిగి ఇరాన్ ప్రాదేశిక నీటిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించింది. కానీ అది జరగకముందే ఆగిపోయింది. పడవలో రష్యా రూపొందించిన 9ఎం133 కోర్నెట్ యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులు, "డెహ్లావిహ" పేరుతో ఇరాన్‌లో తయారైన ఆయుధాలు కనుగొన్నాయని యుఎస్ నావికాదళం మిడాస్ట్ ఆధారిత 5వ ఫ్లీట్, బ్రిటిష్ నావికాదళం తెలిపింది. ఆ ఆయుధాలు ఇరాన్ నుంచి యెమెన్‌కు వెళ్తున్నట్లు అనుమానిస్తున్నారు.

## 57కి చేరుకున్న గ్రీస్ రైలు ప్రమాద మృతుల సంఖ్య

గ్రీస్ రైలు ఘర్షణలో మృతుల సంఖ్య 57కి చేరుకుంది, 48 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం పట్ల దేశంలో ఆగ్రహం నిరసనలు చెల రేగాయి. ఇది రవాణా మంత్రి రాజీనామా, రైలు కార్మికుల యూనియన్ సమ్మెకు దారితీసింది. మానవ తప్పిదం కారణంగా ఈ ప్రమాదం జరిగిం ది. 28 యూరోపియన్ దేశాల్లో అత్యధిక రైల్వే మరణాల రేటు ఉన్న గ్రీస్ రైల్వే వ్యవస్థలో మెరుగైన భద్రతా చర్యల కోసం పిలుపునిచ్చింది.

## హాంకాంగ్‌లో భారీ అగ్నిప్రమాదం

హాంకాంగ్ (చైనా) - హాంగ్‌కాంగ్‌లో శుక్రవారం తెల్లవారు జామున ఒక భవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం ఎత్తు ఎక్కువగా ఉండడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ భవనంలో 130 మంది నివాస ముంటున్నారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం సంభవించలేదు. హాంకాంగ్‌లో నిర్మాణంలో ఉన్న అహై-రైజ్ భవనం మంటలు చెలరేగడంతో అదుపు చేసేందుకు కొన్ని గంటల సమయం పట్టింది. మంటలు వ్యాపించే ప్రమాదం ఉన్నందున సమీపంలోని కొన్ని నివాస బ్లాకులను ఖాళీ చేశారు. చుట్టుపక్కల ప్రాంతంలోని ఐదు భవనాల్లో మంటలు చెలరేగాయని, అయితే కొన్ని త్వరగా ఆరిపోయాయని పోలీసులు తెలిపారు.

## భారత్‌లో రాయబారి లేకపోవడం ఇబ్బందికరం : సెనెటర్



రెండేళ్లకు పైగా భారత్‌లో అమెరికా రాయబారి లేకపోవడం ఇబ్బందికరమని, ప్రస్తుత నామినీ ఎరిక్ గార్సెట్టికి తగిన ఓట్లు రాకపోతే తగిన అర్హత కలిగిన అభ్యర్థి అనే ఆలోచనలో ఉన్నారని డెమోక్రటిక్ సెనేటర్ ఒకరు గురువారం అన్నారు. లాస్ ఏంజెల్స్ మాజీ మేయరైన గార్సెట్టీ (52) 2021 జూలైలో భారత్‌లో యుఎస్ రాయబారిగా అధ్యక్షుడు జో బైడెన్ నామినేట్ చేశారు. పాలక డెమోక్రటిక్ పార్టీకి తగినంత మద్దతు లేనందున అతని నామినేషన్ ఓటు కోసం సెనేట్ ఫ్లోర్‌కు తీసుకురాలేదు. ఇది ప్రపంచంలోని అత్యంత విలువైన సంబంధాలోన్ల ఒకటని చెప్పడం చాలా ఇబ్బందిగా ఉంది. ఇంకా మేము అంబాసిడర్‌ను నియమించలేదని సెనేటర్ సెనేట్ సెలెక్ట్ కమిటీ ఆన్ ఇంటెలిజెన్స్ చైర్మన్ సెనేటర్ మార్క్ వార్నర్ ఒక వార్తాసంస్థకు చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/


# వ్యవసాయం

సాధారణంగా వంగను ఏడాది పొడవునా సాగుచేయవచ్చు వర్షాకాలం పంట జూన్ జూలై శీతాకాలం పండగ అక్టోబర్ నవంబర్ వేసవిక పంటగా ఫిబ్రవరి మార్చిలో విత్తు కొనినాటుకోవాలి.



# సరికొత్త వంగడాలతో అన్నదాతలకు అధిక లాభాలు

వంగ సాగుతో అన్నదాత బెంగ తీరుతోంది. కూరగాయల్లో రారాజుగా వెలుగొందే వంకాయ తనను పండించే రైతును రాజుగా మారుతోంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటగా సాగవుతూ అన్నదాతకు అధిక ఆదాయాన్ని అందిస్తోంది. చీడపీడలు తట్టుకునేలా సరికొత్త వంగడాలు మార్కెట్లోకి వస్తుండగా, రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుంది. వంగసాగును రైతులు దీర్ఘకాలిక పంటగా, స్వల్పకాలిక పంటగానూ సాగు చేయవచ్చు. దీర్ఘకాలిక పంట 7-8 నెలల వరకు ఉంటుంది. తెగుళ్లు, చీడపీడలు ఆశించకుండా ఉన్నప్పుడు మాత్రమే దీర్ఘకాలిక పంటకు వెళ్లడం మంచిది. లేకపోతే వ్యయం పెరిగి లాభాలు తగ్గే ప్రమాదం ఉన్నది. వంకాయల్లో తెల్ల వంకాయలు, చిన్న వంకాయలు, పొడుగు వంకాయలు, ఎర్ర వంకాయలు, గుత్తి వంకాయలు ప్రధాన రకాలు.





పశుపోషణ

## గల్గోటు వ్యాధితో మూగ జీవాలకు ప్రమాదం

శీతాకాలంలో జంతువులలో 'హెమరేజిక్ సెప్టిసిమియా' అనే ప్రమాదకరమైన వ్యాధి సోకుతుంది. జంతువులను ఈ వ్యాధి నుంచి రక్షించడం చాలా ముఖ్యం. దీని కారణంగా జంతువులు అకాలంగా మరణిస్తున్నాయి. వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తుంది. గల్గోటు వ్యాధి ప్రధానంగా ఆవులు, గేదెలలో సంభవిస్తుంది. ఇది ఒక అంటు వ్యాధి. ఇది బాక్టీరియా ద్వారా వస్తుంది. నీరుచేరే ప్రాంతాల్లో ఈ వ్యాధిని కలిగించే బాక్టీరియా ఉంటుంది. అపరిశుభ్రమైన ప్రదేశాలలో ఉన్న జంతువులు, సుదీర్ఘ ప్రయాణం లేదా అధిక పనితో అలసిపోయిన జంతువులపై ఈ బాక్టీరియా దాడి చేస్తుంది. వ్యాధి వ్యాప్తి చాలా వేగంగా ఉంటుంది. రైతులు పశువుల ద్వారా ఆదాయాన్ని పొందాలంటే అవి రోగాలబారిన పడకుండా తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

హెల్ప్‌డెస్క్

## కోడి పిల్లలు మేత తినకపోతే ఇలా చేయండి?

ఈ లక్షణాలను బట్టి.. కోడిపిల్లలు ఎస్కరీషియా కొలై అనే వ్యాధికి గురైనట్లు స్పష్టం అవుతున్నది. బ్రాయిలర్ కోడి పిల్లల్లో ఈ వ్యాధి తీవ్రంగా కనిపిస్తుంది. బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. వ్యాధికి గురైన కోడి పిల్లలు దాణా సరిగా తీసుకోలేవు. ఫలితంగా ఎప్పుడూ నీరసంగా ఉంటాయి. బరువు పెరగకపోవడం వల్ల నష్టం వాటిల్లుతుంది. వ్యాధి ముదిరితే పేగులు ఉబ్బిపోయి కోడి పిల్లలు చనిపోయే ప్రమాదం ఉంటుంది. దాణాతోపాటు నీటిలోనూ కలిపే యాంటీబయాటిక్స్ ద్వారా వ్యాధి సోకిన పిల్లలను కాపాడవచ్చు. కోళ్లకు సానిటైజర్ మందును ఇవ్వడం ద్వారా వ్యాధి రాకుండా నివారించవచ్చు. ఫారమ్ కోళ్ల కంటే పెరటి కోడి మాంసం ఎక్కువగా రావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది.



పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| ఉల్లిపాయలు | 23 | బంగాళాదుంప | 30 |
| టమోటా | 14 | క్యాబేజీ | 15 |
| పచ్చిమిరపకాయలు | 20 | అల్లం | 82 |
| బీట్‌రూట్ | 24 | వంకాయలు | 14 |
| క్యారెట్ | 25 | దోసకాయ | 30 |
| | | వెల్లుల్లి | 102 |

## పందిరి బీరతో ఏడాది పొడవునా లాభాలు

కూరగాయల సాగు రైతులకు ప్రతిరోజూ ఆదాయం తెచ్చిపెడుతోంది. వ్యాపారులు, ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదించే అవకాశం కల్పిస్తున్నది. అలాంటి కూరగాయల పంటల్లో బీరకాయ ముఖ్యమైంది. తక్కువ సమయంలోనే పంట చేతికి వస్తుంది. అంతేకాకుండా, ఈ కూరగాయకు మార్కెట్‌లో 365 రోజులూ మంచి డిమాండ్ ఉంటుంది. కాబట్టి, పందిరి విధానంలో సాగు చేస్తూ, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే భారీ లాభాలు పొందే అవకాశం ఉంది. బీరకాయల్లో జగిత్యాల లాంగ్, పూసా నస్దర్, జైపూర్ లాంగ్, నేతిబీర ముఖ్యమైన రకాలు. కరీంనగర్ జిల్లాకు చెందిన రకం జగిత్యాల లాంగ్. ఈ రకానికి చెందిన కాయలు 50 నుంచి 60 సెంటీమీటర్ల పొడవుతో సన్నగా ఉంటాయి. అధిక దిగుబడి ఇస్తుంది. అయితే అధిక ఉష్ణోగ్రతను ఈ రకం తట్టుకోలేదు. కాబట్టి, వేసవిలో సాగు చేయకపోవడమే మంచిది.



చైతన్యరథం

https://www.telugudesam.org/

## చిత్రం



'ఫైటర్' సినిమా కోసం నాకు శిక్షణ ఇచ్చిన క్రిస్ గెతిన్ తిరిగి తన సొంత దేశానికి వెళ్తున్నాడు. వృత్తిపై మీకు ఉన్న నిబద్ధతకు నేను ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటాను. ప్రపంచానికి మీలాంటి మనుషులు కావాలి. మీకోసం ఎప్పుడూ ఎదురుచూస్తుంటాను'. – హృతిక్ రోషన్




3

సైంధవ్'గా సినీప్రియుల్ని అలరించేందుకు వెంకటేష్ సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో ముగ్గురు కథనాయికలు ఉండే అవకాశం ఉంది.



### వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న శ్రీలీల

టాలీవుడ్ లో మాంచి స్వింగ్ లో కొనసాగుతోంది హీరోయిన్ శ్రీలీల. వరుస అవకాశాలు దూసుకుపోతోంది. అందం, అభినయంతో ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. సీనియర్ హీరోల నుంచి మొదలుకొని యంగ్ హీరోల వరకు అందరి సినిమాల్లోనూ అవకాశాలు అందిపుచ్చుకుంటోంది. మహేష్ బాబు, రామ్, నితిన్, వైష్ణవ్ తేజ్, నవీన్ పోలిశెట్టి సినిమాల్లో నటిస్తోంది. బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న సినిమాలోనూ నటిస్తున్నది. ఇందులో బాలయ్య కూతురుగా కనిపించనుందని టాక్. ఇక సముద్రఖని, పవన్ కాంబోలో వస్తున్న సినిమాలో స్పెషల్ సాంగ్ తో అలరించబోతుందని కూడా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ ముద్దుగుమ్మకు మరో ఆఫర్ దక్కించుకుంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ తదుపరి మూవీలో హీరోయిన్ గా ఓకే అయినట్లు తెలుస్తోంది.



### ఐకాన్‌స్టార్ అభిమానులకు గుడ్‌న్యూస్..

తెలుగు సినీ అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఓ క్రేజీ కాంబో ఎట్టకేలకు ఫిక్స్ అయ్యింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా, 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకుడిగా ఓ సినిమా ఖరారైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్‌పై ఇది రూపుదిద్దుకోనుంది. భూషణ్ కుమార్ నిర్మాత. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం టీ సిరీస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా ఐకాన్‌స్టార్ అభిమానులు ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. అయితే, ఈ సినిమా షూట్ ఎప్పుడు మొదలు కానుంది, ఇందులో నటించే ఇతర నటీనటులు ఎవరు అనేది తెలియాల్సి ఉంది.

## క్రీడలు



### వాటిలాగే ఈ లీగ్..: హర్మన్‌ప్రీత్

ప్రతిభావంతులైన భారత క్రికెటర్లు మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)ను సమర్థంగా ఉపయోగించుకుంటారనే నమ్మకం ఉందని టీమ్‌ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆశాభావం వ్యక్తం చేసింది. మహిళల బిగ్‌బాష్, హండ్రెడ్ లీగ్ తన క్రికెట్ కెరీర్ వృద్ధిలో తోడ్పడ్డాయని, ఇప్పుడు డబ్ల్యూపీఎల్ కూడా యువ క్రికెటర్లకు అదే రకంగా లాభిస్తుందని చెప్పింది. "విదేశీ క్రికెటర్ల గురించి తెలుసుకునేందుకు, వాళ్ల అనుభవాల నుంచి నేర్చుకునేందుకు డబ్ల్యూపీఎల్ గొప్ప వేదిక. చాలా దగ్గర నుంచి ప్రతిభావంతులైన క్రికెటర్లను చూసేందుకు నాక్కూడా అవకాశం దక్కుతుంది. ముంబయి ఇండియన్స్ సారథిగా అందరికీ సమాన అవకాశాలు, గౌరవమిస్తూ జట్టును విజేతగా నిలిపేందుకు కృషి చేస్తా" అని హర్మన్ చెప్పింది.

# అద్భుతం జరగలేదు ఆసీస్‌ను ఓడించలేదు ఇండోర్‌లో టీమ్‌ఇండియాకు పరాభవం!



నెర్రెలు వాసిన పిచ్! బంతిని గింగిరాలు తిప్పించే స్పిన్నర్లు! మైండ్ గేమ్ ఆడితే గెలవచ్చేమో అనే ఆశలు! ఇండోర్ టెస్టు మూడో రోజు ఆట మొదలయ్యేముందు టీమ్‌ఇండియా సిచ్యువేషన్ ఇదీ! కానీ అద్భుతమేమీ జరగలేదు. అసాధ్యం సుసాధ్యం అవ్వలేదు. 76 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ సునాయాసంగా ఛేదించేసింది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు ఆధిక్యాన్ని 2-1కి తగ్గించేసింది. ఆఖరి టెస్టుకు కొండంత ఆత్మవిశ్వాసం సాధించేసింది. ట్రావిస్ హెడ్ (49బీ 53 బంతుల్లో 6%ఇ4, 1ఇ%6), మార్నస్ లబుషేన్ (28బీ 58 బంతుల్లో 6%ఇ%4) ఎలాంటి 'కంగారూ' లేకుండా ఆసీస్‌ను గెలిపించేశారు. మూడో రోజు, శుక్రవారం ఆసీస్ తాజాగా ఛేదనకు దిగింది. పరుగుల ఖాతా తెరవక ముందే ఉస్మాన్ ఖవాజా (0)ను అశ్విన్ ఔట్ చేసి ప్రత్యర్థికి షాకిచ్చాడు. ఎడమచేతి వాటం బ్యాటర్లను పదేపదే ఇబ్బంది పెట్టాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన మార్నస్ లబుషేన్‌తో కలిసి ట్రావిస్ హెడ్ కుదురుగా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు.(కఠిన పరిస్థితుల్లో శ్రేయస్, పుజారా ఐదో వికెట్‌కు 39 బంతుల్లో 35 పరుగుల అత్యంత విలువైన భాగస్వామ్యం అందించారు. స్పిన్నర్లపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నించారు. పిచ్ నిర్జీవంగా మారుతుండటంతో వేగంగా ఆడారు. జట్టు స్కోరు 113 వద్ద అయ్యర్‌ను మిచెల్ స్టార్క్ ఔట్ చేశాడు. శ్రీకర్ భరత్ (3) కాసేపే ఉన్నాడు. రవిచంద్రన్ అశ్విన్ (16బీ 28 బంతుల్లో 2%ఇ%4) అండతో పుజారా హాఫ్ సెంచరీ అందుకున్నాడు. ఈ క్రమంలో యాష్‌ను లైయన్ ఎల్బీ చేశాడు.

చైతన్యరథం

# ఇంటింటికీ తెలుగుదేశం.. కార్యకర్తల్లో నయా జోష్

## టీడీపీ కేడర్ పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం - టీడీపీ సభ్యత్వాల నమోదు వేగవంతం



ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఊపందుకుంటోంది. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పది పార్లమెంటు నియోజకర్గాలలో ఈ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించాయి. తెలంగాణ అంతటా కదం తొక్కాలన్న తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు టీడీపీ శ్రేణులు మరింత జోరు పెంచారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఇంటింటికీ తిరిగి పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఇంటింటికీ వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాలను ఎగురవేశారు. కొన్ని చోట్లా దేవాలయాలలో పూజలు నిర్వహించి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గతంలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. మంచి కోసం తెలుగుదేశం పార్టీని మరలా ఆదరించాలని కోరారు. బ్యాండు, మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు.

**జోరుగా ఇంటింటికీ తెలుగుదేశం...**

మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిజాంపేట్, సుభాష్‌నగర్లో టీడీపీ నాయకులు కాసాని వీరేష్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ముషీరాబాద్ నియోజకవర్గంలో రామ్ నగర్, బాపూజీ నగర్‌లో పార్లమెంట్ అబ్జర్వర్ సాయి బాబా నాయకత్వంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో వైరా నియోజకవర్గంలో జూలురుపాడు మండలంలో, పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో 55 డివిజన్‌లో, పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు, గుత్తా సీతయ్య, ఖమ్మం నగర కో-ఆర్డినేటర్ వడ్డే విజయ్, వైరా నాయకులు అరెం రామయ్య, ఖమ్మం రూరల్ మండలం కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్, ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో మునుగోడు మండల కేంద్రంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జక్కలి ఐలయ్య నాయకత్వంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు పార్టీ సభ్యత్వాలను అందజేశారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలో శేరిలింగంపల్లి డివిజన్‌లో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కట్టా వెంకటేష్ గౌడ్, డివిజన్ కో-ఆర్డినేటర్ సాంబశివగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పార్లమెంటు అబ్జర్వర్ సుభాష్‌యాదవ్ పాల్గొన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో పినపాక నియోజకవర్గంలో జానంపేట్, లక్ష్మీపురం గ్రామాలలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మాధవీ లత ఆధ్వర్యంలో, మహబూబాబాద్ నియోజకవర్గం కేస సముద్రం మండలం తాపుర్యా తండాలో పార్లమెంటు అబ్జర్వర్ కొండపల్లి రాంచందర్‌రావు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బూక్య సునీతా మంగీలాల్ నాయకత్వంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.

మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెంకట్ ప్రసాద్ ఆధ్వర్యంలో, నాగర్ కర్నూలు పార్లమెంట్ పరిధిలో అచ్చంపేట్ పట్టణంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ మోపతయ్య నాయకత్వంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని 25, 26, 27 వార్డులలో పార్లమెంట్ అబ్జర్వర్ గుళ్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంతని పట్టణంలో పార్లమెంట్ అబ్జర్వర్ సంజయ్ కుమార్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మాదాడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కారకర్తల సమావేశం నిర్వహించి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం కిట్లను మండల నాయకులకు పంపిణీ చేసి టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు.

# ఇంటింటికి తెలుగుదేశం



ఖమ్మం నగరంలో..



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో



మునుగోడు నియోజకవర్గంలో..



మహబూబాబాద్ నియోజకవర్గంలో



మంథనిలో ఇంటింటికీ తెలుగుదేశం



అచ్చంపేటలో



పాలేరు నియోజకవర్గంలో...



వైరా నియోజకవర్గంలో...



కరీంనగర్ నియోజకవర్గంలో...

## గ్యాస్ ధరలు పెంపుపై నిరసన



పెరిగిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ సనత్ నగర్ నియోజకవర్గం, బేగంపేట డివిజన్ లో టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన కట్టెలమూట నెత్తిన పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షకీలా రెడ్డి, సూర్యదేవర లత, లీలా పద్మావతి, మహమ్మద్ వాయిద్, శ్రీనివాస్ యాదవ్, రఫిక్ తస్వీర్, సయ్యద్ హమీద్, గౌస తదితరులు పాల్గొన్నారు.